# విశాలభారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

బుధవారం, హైదరాబాద్ 13.11.2024 | 24 క్యారెట్లు 78,215.00 | కిలో వెండి 1,02,000.00 | 32 °C | సంపుటి:3 | సంచిక:22

www.vishalabharati.com




## వణుకు పుట్టిస్తోంది..

- రాష్ట్రంలో పంజా విసురుతున్న చలి
- భారీగా తగ్గుతున్న రాత్రి ఉష్ణోగ్రతలు
- మెదక్‌లో అత్యల్పంగా 14.8 డిగ్రీల సెల్సియస్

3 లో

## రేవంత్, పొంగులేటి పదవులు ఊస్ట్

అమృత్ టెండర్ల స్కామ్‌పై ఆధారాలు సమర్పించా

- వారిద్దరి పదవులు పోవడం ఖాయం
- రాష్ట్రంలో ఆర్‌ఆర్ ట్యాక్స్ వసూలు చేస్తున్నరు
- కాంగ్రెస్ అవినీతిపై బీజేపీ చర్యలు తీసుకోవాలి
- ప్రధాని మోడీ జోక్యం చేసుకోవాలి
- తెలంగాణలో జరుగుతున్న అవినీతిపై స్పందించాలి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



విశాలభారతి, స్టేట్ బ్యూరో :

తెలంగాణలో జరిగిన అమృత్‌టెండర్ల స్కాంపై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్పందించి చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్‌కి తెలంగాణ ఏటీఎంలా మారిందని ఆరోపించిన ఆయన... తెలంగాణలో జరుగుతున్న అవినీతిపైన స్పందించాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో జరుగుతున్న అవినీతి గురించి మహారాష్ట్ర ఎన్నికల్లో మాట్లాడడం కాదని చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆర్‌ఆర్ టాక్స్ ఆరోపణలపై

..మిగతా 2 లో



# కేటీఆర్‌కు జైలే గతి

## గవర్నర్ పర్మిషన్ ఇస్తే వెంటనే చర్యలు

- తప్పించుకునేందుకే ఢిల్లీకి పయనం
- బీజేపీ–బీఆర్ఎస్ మధ్య చీకటి ఒప్పందం
- అమృత్ టెండర్లపై ఆరోపణలన్నీ అవాస్తవం
- రెడ్డి పేరు ఉన్న ప్రతోడు నా బంధువు కాదు
- ఆయనకు ఇష్టమొచ్చిన చోట మొరపెట్టుకోవచ్చు
- కోర్టులో కేసులు వేసినా నో ప్రాబ్లమ్
- కలెక్టర్‌పై దాడి చేసిన వారిని వదలను
- సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

“ తెలంగాణ పాలిటిక్స్‌లో కాకరేపుతోన్న ఫార్ములా ఈ కార్ రేసింగ్ వ్యవహారంపై సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్‌జైలు ఊచలు లెక్కపెట్టాల్సిందేనని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎంతటివారైనా వదిలేది లేదని.. గవర్నర్ నుంచి అనుమతి రాగానే కేటీఆర్ మీద చర్యలు తీసుకుంటామని తెలిపారు.



విశాలభారతి, స్టేట్ బ్యూరో:

మంగళవారం నాడు ఆయన ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. ఈరేస్ స్కామ్ నుంచి తప్పించుకొనేందుకే కేటీఆర్ ఢిల్లీ వచ్చారని అన్నారు. గవర్నర్ అనుమతి నుంచి తప్పించుకోవడానికే కేటీఆర్ ఢిల్లీ వచ్చారన్నారు. బీజేపీ అవినీతి పార్టీ అని.. ఆ పార్టీని అంతం చేస్తామంటూ ప్రగల్భాలు పలికి కేటీఆర్ ఇప్పుడు ఆ పార్టీ నేతలను ఎలా కలుస్తున్నారని సీఎం ప్రశ్నించారు. బీజేపీబీఆర్ఎస్ మధ్య ఉన్న చీకటి బంధం బయటపడుతుందని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.

**సృజన్ రెడ్డి బీఆర్ఎస్‌నేత అల్లుడు..**

అమృత్ టెండర్లపై కేటీఆర్‌చేస్తున్న ఆరోపణలు అవాస్తవమని రేవంత్ తెలిపారు. రెడ్డి పేరు మీద ఉన్న వారంతా నా బంధువులు కాదన్నారు. సృజన్ రెడ్డి బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే ఉపేందర్ రెడ్డి అల్లుడని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో సృజన్ రెడ్డికి రూ.వేల కోట్ల పనులు కేటాయించారని తెలిపారు. అమృత్ టెండర్లలో అవినీతి జరగలేదని ఇటీవల ఉపేందర్ రెడ్డే చెప్పారని తెలిపారు. ఈ టెండర్ల గురించి కేటీఆర్ తన ఇష్టమొచ్చిన చోట మొరపెట్టుకోవచ్చని సూచించారు. కోర్టుల్లో కేసులు వేస్తామంటూన్నారని.. నిరభ్యంతరంగా వేసుకోవచ్చని రేవంత్ తెలిపారు. తెలంగాణలో ఆరు గ్యారెంటీలు అమలు చేయలేదని.. అందుకే కాంగ్రెస్ ఓటు వేయొద్దని మహారాష్ట్ర ప్రజలకు కేటీఆర్ చెబుతున్నాడని.. అంటే బీజేపీకి వేయాలని ప్రచారం చేస్తున్నట్లేనని రేవంత్ మండిపడ్డారు.

**అధికారులపై దాడి చేసిన వారిని వదలం..**

కలెక్టర్, ఇతర అధికారులపై దాడిని సీఎం రేవంత్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు. నిందితులు ఎంతటివారైనా ఊచలు లెక్కపెట్టాల్సిందేనని హెచ్చరించారు. దాడులు చేసిన వారిని.. చేయించిన వారిని.. ఎవర్నీ వదలబోమని స్పష్టం చేశారు. ఇలాంటి దాడులు బీఆర్ఎస్ హయాంలో జరిగితే సమర్థిస్తారా? అధికారులపై దాడులను బీఆర్ఎస్ ఎందుకు ఖండించదు? అని ప్రశ్నించారు.

## కలెక్టర్ పై దాడి 100 శాతం కుట్ర


- ఈ దాడి వెనుక ఎవరున్నా వదిలిపెట్టం
- అధికారులపై దాడులు చేస్తే సహించేది లేదు..
- బీఆర్ఎస్ నేతలు కావాలనే రెచ్చగొడుతున్నారు
- గ్రూప్ 1 పరీక్షల సమయంలోనూ కుట్ర చేశారు
- కేసీఆర్ ఈర్ష్యను వెల్లగక్కుతున్నాడు
- త్వరలో ఏఐ సిటీ నిర్మాణం
- మంత్రి శ్రీధర్ బాబు సంచలన వ్యాఖ్యలు



విశాలభారతి,స్టేట్ బ్యూరో:

వికారాబాద్ జిల్లా లగచర్లలో పక్కా ప్లాన్ ప్రకారమే కలెక్టర్‌పై దాడి జరిగిందని, ఈ ఘటన వెనుక ఎవరున్నా వదిలే ప్రసక్తే లేదని మంత్రి శ్రీధర్‌బాబు హెచ్చరించారు. బీఆర్ఎస్ నేతలు అధికారం పోయిందనే భాధ, ఆక్రోశంలో కావాలనే ప్రభుత్వం ఏ కార్యక్రమాన్ని చేపట్టినా అడ్డుకోవడం, ఇబ్బందులు పెట్టడం, న్యాయపరమైన చిక్కులు తెచ్చే ప్రయత్నాలు చేస్తున్నారని దుయ్యబట్టారు. వికారాబాద్ జిల్లా లగచర్ల ఘటనపై మంత్రి శ్రీధర్‌బాబుతో

..మిగతా 2 లో



ఫోన్ ట్యాపింగ్ కేసులో

## మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు

- త్వరలో మరో నలుగురికి నోటీసులు
- 3 జిల్లాలకు చెందిన నేతలున్నట్లు సమాచారం
- బీఆర్ఎస్ నేతల్లో మొదలైన టెన్షన్

3 లో

## కవిత, సృజన్ రెడ్డి బిజినెస్ పార్ట్‌నర్స్

కేటీఆర్‌కు జైలు భయం

- తప్పించుకునేందుకే ఢిల్లీ టూర్.. డైవర్షన్ కోసమే కలెక్టర్‌పై దాడి
- అమిత్‌షాను కలిసి ప్రాసిక్యూషన్ నుంచి బయటపడే ప్లాన్
- అమృత్ టెండర్లలో అవినీతి పెద్ద జోక్
- ఎక్సైస్ టెండర్ వేసినా గజా, మేఘా, ప్రతిమకు ఇవ్వలేదు
- రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి




విశాలభారతి, స్టేట్ బ్యూరో:

అమృత్ 2.0 టెండర్లలో అవినీతి గురించి కేటీఆర్ మాట్లాడటం ఈ శతాబ్దపు పెద్ద జోక్ అని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సుజన్ రెడ్డి.. సీఎం రేవంత్ రెడ్డికి తోక చుట్టం.. కానీ కల్వకుంట్ల కవితకు దశబ్దానికి పైగా వ్యాపార మిత్రులని చెప్పారు. కవిత, సుజన్ రెడ్డి ఇద్దరూ

..మిగతా 2 లో

## రేవంత్ అబద్ధాల కోరు

- మహారాష్ట్రలో అసత్యాలు వెల్లడించారు
- 99 శాతం హామీలు నెరవేర్చలేదు
- కాంగ్రెస్ పార్టీ ఏటీఎంగా తెలంగాణ
- ఆర్‌ఆర్ ట్యాక్ పేరుతో అక్రమ వసూళ్లు
- రాహుల్‌తో ముంబైలో చర్చకు నేను రెడీ
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు



విశాలభారతి, స్టేట్ బ్యూరో:

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహారాష్ట్రకు వచ్చి అబద్ధాలు చెప్పారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. ఈరోజు ముంబైలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కిషన్ రెడ్డి, ఆ తర్వాత మీడియాతో మాట్లాడుతూ... కాంగ్రెస్ చెప్పిన మోసాలను వెల్లడించేందుకే తాను మహారాష్ట్రకు వచ్చానన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం 99 శాతం హామీలు నెరవేర్చలేదని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాలను మోసం చేసిందని మండిపడ్డారు. అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిందన్నారు. ఇచ్చిన ఏ హామీని అమలు చేయలేదన్నారు.ఆరు గ్యారెంటీలు, 420 హామీలతో

..మిగతా 3 లో

## రైతు భరోసా నిధులొస్తున్నాయ్

- డిసెంబర్ నెలాఖరుకు విడుదల
- ప్రతి రైతు ఖాతాలో రూ. 15 వేలు జమచేస్తాం
- ఒక్కొక్కటిగా హామీలు పూర్తి చేస్తున్నాం
- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



విశాలభారతి, స్టేట్ బ్యూరో:

రైతులు ఎప్పట్నుంచో ఎదురు చూస్తున్న రైతు భరోసా పంట పెట్టుబడి సాయంపైనా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు కీలక అప్డేట్ ఇచ్చారు. తమ ప్రభుత్వం రైతు భరోసా పథకాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుందని మంత్రి తుమ్మల అన్నారు. ఎటువంటి అవకతవకలకు తావు లేకుండా పక్కాగా రైతు

..మిగతా 3 లో

## రేవంత్.. ఇది ట్రైలర్ మాత్రమే..

- త్వరలో 70 ఎంఎం సినిమా చూపిస్తం
- బూతులు తిట్టడం తప్ప నీకేం తెలుసు
- ప్రజలకు అక్కరకొచ్చే పని ఒక్కటైనా చేసినవా
- మాజీ మంత్రి హరీష్ రావు ఫైర్

2 లో



విశాల భారతి
తెలుగు దిన పత్రిక
బుధవారం, 13.11.2024
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com
vishalabharathi Telugu Daily



# రేవంత్, పొంగులేటి పదవులు ఊస్ట్

మొదటిపేజీ తరువాయి



చర్యలు తీసుకోవాలన్నారు. ఆధారాలతో సహా తెలంగాణ అమృత్ టెండర్లలో అవినీతి పైన ఫిర్యాదు చేశామని ప్రధానమంత్రి స్పందిస్తారో లేదో చూడాలన్నారు కేటీఆర్. నరేంద్ర మోడీ, బిజెపి నేతలు చేస్తున్న ఆరోపణలు నిజమే అయితే అమృత్ టెండర్లలలో జరిగిన అవినీతిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇది బిజెపి చిత్తశుద్ధికి ఒక లిట్మస్ పరీక్ష అని గుర్తించాలన్నారు. అమృత్ టెండర్లలో ముఖ్యమంత్రి, మంత్రుల కుటుంబ సభ్యులకు టెండర్లు ఇచ్చారని కేటీఆర్ ఆరోపించారు. రూ. 8888 కోట్లపైగా టెండర్లు ప్రభుత్వం పిలిచిందని కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రికి ఫిర్యాదు చేశామన్నారు. ఈ అవినీతిని ఆపేదాకా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎండగడుతూనే ఉంటాను. ఒకవేళ అమృత్ టెండర్లలో ఎలాంటి అవినీతి జరగలేదు అంటే అదే మాటను బీజేపీ నేతలు, ప్రధానమంత్రి చెప్పాలన్నారు. తెలంగాణలో జరుగుతున్న అనేక అవినీతి కార్యక్రమాలపై ఎండగడతామన్నారు.

అమృత్ టెండర్ల సమాచారం ఎక్కడా లేకుండా ప్రభుత్వం కుట్ర చేసిందన్నారు కేటీఆర్. సమాచార హక్కు చట్టం ప్రకారం కూడా వివరాలు ఇవ్వడం లేదన్నారు. ముఖ్యమంత్రి సొంత బావమరిది సృజన్ రెడ్డికి శోధా కన్‌స్ట్రక్షన్ పేరుతో భారీగా టెండర్లు కట్టబెట్టిందన్నారు. 2 కోట్ల రూపాయల వార్షిక లాభం ఉన్న కంపెనీకి వందల కోట్ల రూపాయల టెండర్లు ఎలా కట్టబెట్టారని ప్రశ్నించారు. ఎలాంటి అర్హతలు లేకున్నా టెండర్లు కట్టబెట్టారన్నారు కేటీఆర్. ఇందుకోసం అన్ని అర్హతలు ఉన్న ఇండియన్ హ్యూమ్ పైప్ అనే కంపెనీ ఉపయోగించారన్నారు. కానీ టెండర్లు గెలుచుకున్న కంపెనీ కేవలం 20 శాతం పనులనే చేస్తుందన్నారు. మిగిలింది అంతా కేవలం రెండు కోట్ల రూపాయల వార్షిక లాభం ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బావమరిది కంపెనీకీ ఇచ్చారు అన్నారు. ఈ మేరకు ఇండియన్ హ్యూమ్ పైప్ కంపెనీ స్టాక్ ఎక్స్చేంజికి సమాచారం ఇచ్చారన్నారు. అమృత్ టెండర్లపైన కేంద్రమంత్రి మనోహర్‌లాల్ కట్టర్ ఫిర్యాదు చేసినప్పుడు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు కేటీఆర్. పార్లమెంట్ సమావేశాల వరకు సమయం ఇవ్వండని రిక్వస్ట్ చేశారన్నారు. సమాచారం సేకరించి చర్యలు తీసుకుంటామన్నారు. ఒక వేళ పార్లమెంట్ సమావేశాల లోపల కేంద్ర ప్రభుత్వం అమృత్ టెండర్లలో జరిగిన అవినీతిపైన స్పందించకుంటే సభలో ఈ అంశాన్ని లేవనెత్తుతామన్నారు. తెలంగాణలో బీజేపీ, కాంగ్రెస్ కలిసే ఉన్నాయని ఆరోపించారు కేటీఆర్. ముఖ్యమంత్రిపై వచ్చే విమర్శకు కేంద్రమంత్రి బండి సంజయ్ కాపాడుతున్నారని విమర్శలు చేశారు. 8 మంది ఎంపిలున్నా ఒక్కరు కూడా ప్రభుత్వ అవినీతిపైన మాట్లాడలేదని గుర్తు చేశారు. వివిధ రాష్ట్రాల్లో ఎంపీలు, ఎమ్మెల్యేలను గొర్రెల్లా బీజేపీ కొంటున్నారు అన్న మల్లిఖార్జున ఖర్గే తెలంగాణలోని చూడాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీనే ఫిరాయింపులు మొదలు పెట్టిందన్నారు. తనపై ఎలాంటి కేసు పెట్టుకున్నా, విచారణలు చేసుకున్న భయం లేదన్నారు కేటీఆర్. 5 వారాల కింద తెలంగాణ రెవెన్యూ మంత్రిపైన ఈడి దాడి జరిగిందని ఇప్పటిదాకా ఏం జరిగిందో ప్రకటన లేదని తెలిపారు. మంత్రి కూడా మాట్లాడలేదన్నారు. ఈడి దాడి తర్వాత అదే మంత్రితో అదానీ వచ్చి చర్చలు చేశారని గుర్తు చేశారు. ఆ సమావేశాల వివరాలు బయటపెట్టాలని డిమాండ్ చేశారు. కేబినెట్‌లో కూర్చొని కొడుక్కి టెండర్ల పనులు కట్టబెడుతున్నారని కేటీఆర్ ఆరోపించారు. ఎల్ అండ్ టి, ఎన్ సిఎల్ కంపెనీల కన్నా రాఘవ కంపెనీ గొప్పది ఎలా అవుతుందన్నారు. రాహుల్ గాంధీ మాట్లాడుతున్న క్రోనీ క్యాపిటలిజం సరైన ఉదాహరణలు ఇవేనన్నారు కేటీఆర్. ఇంత బహిరంగంగా అవినీతి జరుగుతున్న టెండర్లను పూర్తిగా రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరామన్నారు. ఆఫీస్ ఆఫ్ ప్రాఫిట్ చట్టాన్ని కూడా ముఖ్యమంత్రి తుంగలో తొక్కారన్నారు.

191 ఆర్టికల్ ప్రకారం గతంలో సోనియా గాంధీ, ఈ మధ్యనే హేమంత్ సురేన్ వంటి నాయకులపైన ఆరోపణలు వచ్చాయన్నారు కేటీఆర్. వారు పదవులు కోల్పోయారని గుర్తు చేశారు. త్వరలో రేవంత్ రెడ్డి, పొంగులేటి తమ పదవులు కోల్పోతారని జోస్యం చెప్పారు. మహారాష్ట్రలో రాహుల్ గాంధీ అబద్ధాలతో ప్రజలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. మహారాష్ట్ర ఎన్నికలకు 300 కోట్ల తెలంగాణ సొమ్ములు ఖర్చు పెడుతున్నారని విమర్శలు గుప్పించారు.

కొడంగల్‌లోని లగుచర్ల ప్రజల అందోళనపై కూడా కేటీఆర్ స్పందించారు. బావమరిదికి అమృతం పంచి సీఎం కొడంగల్ ప్రజలకు విషం పంచుతున్నారని మండిపడ్డారు. తన అల్లుడి ఫార్మా కంపెనీ కోసం రేవంత్ రెడ్డి కొడంగల్ ప్రజలను బలిపెట్టి భూములు లాక్కుంటున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి అడ్డగోలు విధానాలపైన ప్రజలు చేసిన తిరుగుబాటు చూశామన్నారు. పోలీస్ రక్షణ లేకుండా ముఖ్యమంత్రి కొడంగల్ పోయే పరిస్థితి లేదన్నారు. కలెక్టర్‌ను కొట్టే పరిస్థితి తెలంగాణలో, ఏపీలో ఎప్పుడూ జరగలేదన్నారు. దాడి జరగలేదంటూ కలెక్టర్ స్వయంగా చెప్తున్నప్పుడు కేసులెందుకు, అరెస్టులెందుకని ప్రశ్నించారు.

# రేవంత్.. ఇది ట్రైలర్ మాత్రమే..

విశాలభారతి, స్టేట్ బ్యూరో:



రైతుల సమస్యలపై బీఆర్ఎస్ నేత, కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ చేపట్టిన పాదయాత్ర ట్రైలర్ మాత్రమేనని.. ప్రభుత్వానికి త్వరలో 70 MM సినిమా చూపిస్తామని బీఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. రైతు సమస్యలపై కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ మంగళవారం చేపట్టిన పాదయాత్రలో హరీష్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో ఆయన మాట్లాడుతూ.. రైతుల కష్టాలు చూడలేక ఎమ్మెల్యే సంజయ్ కోరుట్ల నుంచి జగిత్యాల వరకు పాదయాత్ర చేపట్టారని తెలిపారు.

నాడు డాక్టర్‌గా నేడు, ఎమ్మెల్యేగా డాక్టర్ సంజయ్ మంచి పేరు తెచ్చుకుంటున్నారని కొనియాడారు. కేసీఆర్‌కు దేశంలోనే రైతు సీఎం అనే పేరు వస్తే.. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బూతుల సీఎం అనే పేరు వచ్చిందని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి బూతులు మాట్లాడటం తప్ప ఒక్క అక్కరకొచ్చే పనైనా చేసిండా..? అని ప్రశ్నించారు. జగిత్యాల అంటే జైత్రయాత్ర గుర్తుకు వస్తుందని.. అదే జగిత్యాలలో మా ఎమ్మెల్యే పూరించిన సమర శంఖంతోనైనా సీఎం రేవంత్ రెడ్డి కళ్లు తెరవాలని అన్నారు.

రైతుల వడ్లు లోడు ఎత్తమంటే.. రేవంత్ ఏమో డబ్బు మూటల లోడ్ మహారాష్ట్రకు ఎత్తుతున్నాడని సెటైర్ వేశారు. మూసీ దగ్గర కాదు.. కూలిన ఇండ్ల దగ్గర రేవంత్ రెడ్డి పాదయాత్ర చేయాలని డిమాండ్ చేశారు. దమ్ముంటే ఇండ్లు కూలిన చోట పాదయాత్ర చేయాలని.. అక్కడికి మేం వస్తామని ఛాలెంజ్ చేశారు. మూసీ కంపు కంటే సీఎం రేవంత్ రెడ్డి నోటి కంపు ఎక్కువని విమర్శించారు.

ఇవాళ వేములవాడకు పోయి మొక్కి వచ్చినా.. ఇక్కడి నుంచి ధర్మపురి, కొండగట్టు, కోటిలింగా దేవుళ్లకు మొక్కుతున్నా. రేవంత్ రెడ్డి చేసిన పాపం ప్రజలకు తగలకుండా చూడమని ఆ దేవుళ్లను వేడుకుంటున్నానని అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో మహిళల్ ఉచిత బస్ స్కీమ్ తప్ప.. మిగిలిన అన్నీ గ్యారెంటీలు తుస్సేనని ఎద్దేవా చేశారు. రైతు బంధుకు, రుణమాఫీకి లేని పైసలు.. మూసీ ప్రక్షాళనకు ఎలా వస్తాయి..? కాంగ్రెస్‌కు మాటలెక్కువ, చేతలు తక్కువని విమర్శించారు.

## నెల అద్దె రూ.40వేలు.. అడ్వాన్స్‌గా రూ.5 లక్షలు కట్టాలట

**విశాలభారతి, నేషనల్ బ్యూరో:** మెట్రో నగరాల్లో ఈ మధ్య అద్దె ఇల్లు దొరకడమే కనాకష్టంగా మారింది. బెంగళూరు నగరంలో అయితే పరిస్థితి మరింత దారుణంగా తయారైంది. బెంగళూరులో ఇంటి ఓనర్ల గొంతెమ్మ కోరికలు ఏ స్థాయిలో ఉన్నాయో తెలిస్తే అవాక్కవడం పక్కా. హర్నీద్ కౌర్ అనే ఒక 'ఎక్స్' యూజర్ పోస్ట్ చేసిన ట్వీట్ ఈ విషయాన్ని బయటపెట్టింది. ఈ అంశం నెట్టింట తీవ్ర చర్చనీయాంశంగా మారింది. 4 లక్షలకు పైగా వ్యూస్ ఆమె పోస్ట్‌కు వచ్చాయంటే ఎంతలా విషయం వైరల్ అయిందో అర్థం చేసుకోవచ్చు. బెంగళూరులో తాను అద్దె ఇంటి కోసం విసిగివేసారిపోయానని, 40 వేల అద్దెతో ఒక ఫ్లాట్ దొరికిందని.. కానీ ఆ ఫ్లాట్‌లో అద్దెకు దిగాలంటే 5 లక్షలు డిపాజిట్ కట్టాలని ఆ ఫ్లాట్ ఓనర్ చెప్పారని ఆ మహిళ వాపోయింది.

# కార్యకర్తలకు కష్టమొస్తే.. నేను అండగా ఉంటా

- ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేయాలి
- పార్టీ బలోపేతానికి కృషి చేయాలి
- వచ్చే లోకల్‌బాడీ ఎన్నికల్లో అన్ని స్థానాల్లో గెలవాలి
- ఎన్నికల్లో మహిళల పాత్ర చాలా కీలకం
- గ్రామస్థాయిలో మహిళా నాయకులను ప్రోత్సహించాలి
- కులగణనలో తెలంగాణ దేశానికే రోల్ మోడల్
- నాయకులు సర్వేలో పాల్గొని విజయవంతం చేయాలి
- ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

విశాలభారతి, పాలకుర్తి:



కార్యకర్తలకు అండగా ఉంటా..

పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఏ కష్టమొచ్చినా తాను అండగా ఉంటానని.. అందరూ కలిసి కట్టుగా పనిచేయాలని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. మంగళవారం నాడు తొర్రూరు పట్టణంలోని చాంబర్ ఆఫ్ కామర్స్ హాల్‌లో తొర్రూర్, పెద్దవంగర మండలాలకు చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో మహిళలు చాలా కీలక పాత్ర పోషించారన్నారు. అలాగే ఈసారి లోకల్ బాడీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులు గెలుపొందాలంటే మహిళలు కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందన్నారు. అందుకోసం గ్రామస్థాయిలో ఉన్న మహిళా నాయకులను ప్రోత్సహించి, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. పాలకుర్తి నియోజకవర్గంలో యువతకు మంచి ప్రాధాన్యత ఇస్తున్నారని పక్క నియోజకవర్గాలో ఉన్న నాయకులు చెబుతున్నారని.. ఆ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని పార్టీ బలోపేతానికి మరింతగా కృషి చేయాలన్నారు. రాబోయే లోకల్ బాడీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపులో యువ నాయకుల పాత్ర చాలా కీలకంగా మారాలని తెలియజేశారు.

కాంగ్రెస్ పార్టీ కోసం నాయకులు, కార్యకర్తలు చేస్తున్న త్యాగాలు చూపిస్తున్న ఆదరణ ఇలాగే కొనసాగించాలన్నారు. గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో కృషి చేసిన విధంగానే, రాబోయే లోకల్ బాడీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలన్నారు. ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా నిలబడాలని.. ఏ కష్టం వచ్చిన మీ వెంట తాను ఉంటానన్నారు. కొత్త పాత తేడా లేకుండా అందరూ కలిసికట్టుగా పార్టీ కోసం పనిచేయాలని సూచించారు. నాయకులు పార్టీ కార్యకర్తలకు దిశానిర్దేశం చేస్తూ ముందుకు సాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు.

**కులగణనపై ప్రతిపక్షాల కుట్రలు తిప్పికొట్టాలి..**

పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో కులగణన ప్రారంభమైందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ కులగణన, సమగ్ర సర్వేపై ప్రతిపక్షాలు చేస్తున్న కుట్రలను నాయకులు, కార్యకర్తలు తిప్పికొట్టాలని ఎమ్మెల్యే తెలిపారు. కులగనణ అనేది బడుగు బలహీన వర్గాల ప్రజలకు అత్యంత ప్రాధాన్యలతో కూడిన అంశమని తెలిపారు. కులగనన చేపట్టి ఆయా కులాల జనాభాను బట్టి రిజర్వేషన్లు కూడా పెట్టి సామాజిక న్యాయాన్ని సంపూర్ణంగా అమలు చేస్తామని ఎన్నికల సమయంలో రాహుల్ గాంధీ హామీ ఇచ్చారన్నారు. తెలంగాణలో 85వేల మంది ఉద్యోగులతో జరుగుతున్న కులగణన దేశానికే రోల్ మోడల్ అని.. దీన్ని విజయవంతం చేసేందుకు ప్రతి కార్యకర్త గ్రామాల్లో కులగణన సర్వేలో పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు. అలాగే పార్టీకి మంచి పేరు వచ్చే విధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి ఆయా మండలాలకు చెందిన బ్లాక్ మరియు మండల అధ్యక్షులు, ముఖ్యనాయకులు, వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, యూత్ నాయకులు, సోషల్ మీడియా నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

# కలెక్టర్ పై దాడి 100 శాతం కుట్ర

మొదటిపేజీ తరువాయి



వికారాబాద్ జిల్లా ఉన్నతాధికారులు ఇవాళ భేటీ అయ్యారు. ఐజీ సత్యనారాయణ, కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎస్పీ నారాయణరెడ్డి నిన్నటి ఘటనను వివరించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. అధికారులపై దాడులు చేస్తే సహించేది లేదని వార్నింగ్ ఇచ్చారు. బీఆర్ఎస్ నేతలు కావాలనే రైతులను రెచ్చగొడుతున్నారని, అభివృద్ధిని అడ్డుకునే వారిపై చర్యలు తప్పవన్నారు. మొన్నటి గ్రూప్ 1 పరీక్షలపై కూడా కుట్రలు చేశారని, కేసీఆర్ తమ ఈర్ష్య, ద్వేషాన్ని ప్రజల పేరు చెప్పి వెల్లగక్కుతున్నారని మండిపడ్డారు.

**కుట్రదారులెవరో ప్రజలకు తెలియజేస్తాం..**

జిల్లా కలెక్టర్‌పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. ఈ దాడి ఘటనపై సమగ్ర విచారణ జరిపిస్తామన్నారు. విచారణ అనంతరం దీని వెనుక ఉన్న కుట్రదారులెవరో రాష్ట్ర ప్రజలకు తెలియజేస్తామన్నారు. ఈ ఘటనను పసిగట్టడంలో ఇంటెలిజెన్స్, పోలీస్, ఇతర ఉన్నతాధికారుల వైఫల్యం ఉంటే దానికి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. రైతులు సభాస్థలికి రాకుండా అడ్డగించారని, దాంతో రైతుల వద్దకే వెళ్లి సమస్యలు తెసుకుందామని కలెక్టర్ ప్రతీక్ జైన్ ప్రయత్నిస్తే అధికారులపై దాడికి పాల్పడ్డారన్నారు. ఇలాంటి అప్రజాస్వామిక దాడులు చేస్తే సహించబోమన్నారు. ఏమైనా అభ్యంతరాలు ఉంటే ప్రజాస్వామ్య పద్ధతిలో చెప్పొచ్చని, ఆ దిశగానే తాము ముందుకు వెళ్తున్నామన్నారు. 10 నెలల్లో 50 వేల ఉద్యోగాలు ఇస్తే బీఆర్ఎస్ ఓర్వలేకపోతున్నదని, పరిశ్రమలు ఏర్పాటు చేస్తుంటే వాటిని అడ్డుకునే కుట్ర చేస్తున్నదని ఆరోపించారు. రాష్ట్ర ప్రగతికి పరిశ్రమలు ఎంతో ముఖ్యమని, అందుకే గత బీఆర్ఎస్ హయాంలో పరిశ్రమల విషయంలో కాంగ్రెస్ ఎప్పుడూ జోక్యం చేసుకోలేదన్నారు. బీఆర్ఎస్ విధానాలు నచ్చకపోతే న్యాయపోరాటం చేశామే తప్ప ఏనాడు ఇలాంటి ఘటనలకు పాల్పడలేదన్నారు.

**నాలుగైదు నెలల్లో ఏఐ సిటీ నిర్మాణం**

మాజీ మంత్రి కేటీఆర్ ఢిల్లీ పర్యటనపై మంత్రి శ్రీధర్‌బాబు కీలక వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్ ఢిల్లీకి ఎందుకు వెళ్లారో మాకేం తెలుసని అన్నారు. వారి ఇబ్బందులను అధిగమించేందుకే ఢిల్లీకి వెళ్లి ఉంటారన్నారు. బట్టకాల్చి మీద వేయడమే బీఆర్ఎస్ విధానం అని, ఆ పార్టీ కింది స్థాయి నాయకత్వం నుంచి అగ్రస్థాయి వరకు అందరూ అదే పని చేస్తుంటారని విమర్శించారు. ఈ విషయం ప్రజలందరికీ తెలుసన్నారు. వారికున్న అనుభవాల్నీ ప్రభుత్వానికి సలహాలు చెప్పాలని మేము ఎన్నోసార్లు ఆహ్వానించినా బీఆర్ఎస్ మాత్రం అభివృద్ధికి అవరోధులుగా నిలుస్తున్నారని మండిపడ్డారు. ఏఐ రంగానికి పెద్దపీట వేస్తున్నామని, మరో నాలుగైదు నెలల్లో పీపీపీ విధానంలో ఏఐ సిటీని నిర్మిస్తామని ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. గ్లోబల్ లాజిక్ సాఫ్ట్‌వేర్ నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు.

"అన్ని రకాల పెట్టుబడులకు హైదరాబాద్ అనుకూలం. గ్లోబల్ క్యాపబులిటీ సెంటర్లు హైదరాబాద్‌లో నెలకొల్పుతున్నారు. పెట్టుబడిదారులకు ప్రభుత్వం తగిన తోడ్పాటునందిస్తోంది. బహుళజాతి కంపెనీలే కాకుండా ఎంఎస్ఎంఈలకు ప్రోత్సాహం అందిస్తున్నాం. ప్రస్తుతం ఐటీ ఎగుమతులు 12 శాతానికి చేరాయి. వచ్చే ఐదేళ్లలో 20శాతానికి ఐటీ ఎగుమతులను పెంచేలా ప్రణాళిక రూపొందించాం. ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాల్లోనూ ఐటీ కంపెనీలు ఏర్పాటు చేసి యువతకు ఉపాధి కల్పిస్తున్నాం. స్కిల్ యూనివర్సిటీ ద్వారా యువతలో నైపుణ్యాలు పెంపొందిస్తున్నాం. మలేసియాలోని తెలుగువాళ్లు హైదరాబాద్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తిగా ఉన్నారు" అని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు.

# కవిత, సృజన్ రెడ్డి బిజినెస్ పార్ట్‌నర్స్

మొదటిపేజీ తరువాయి



బిజినెస్ పార్ట్ నర్స్ అని ఆరోపించారు. ఇరిగేషన్ టన్నెల్ పనులు చేసిందివారే.. దానికి కేటీఆర్ జవాబు చెప్పాలని అన్నారు. అమృత్ టెండర్లు తమ ప్రభుత్వం వచ్చే వరకే టెండర్ పూర్తయ్యే దశలో ఉన్నాయని చెప్పారు. తేజా రాజుకు చెందిన గజా కన్ స్ట్రక్షన్ కు అమృత్ 1 టెండర్లు ఇచ్చిందెవరు.. కేటీఆర్ కాదా? అని ప్రశ్నించారు. ప్రతిమా శ్రీనివాసరాజుకు అమృత్ 1 టెండర్లు ఇచ్చిందేవరు.. మెఘా కంపెనీకి టెండర్లు ఇచ్చిందెవరు..? కేసీఆర్ కాదా ? అని నిలదీశారు. 21 వేల కోట్ల విలువైన కాళేశ్వరం పనులను హాస్పిటల్ నిర్వహించే ప్రతిమ శ్రీనివాస్ రావుకు ఎట్లిచ్చిండ్రు? అని ప్రశ్నించారు.

**కేటీఆర్‌కు జైలు భయం..**

కేసుల నుండి బయటపడేందుకే కేటీఆర్ ఢిల్లీకి వెళ్లారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. కేటీఆర్ ను ఢిల్లీలో ఎవరు పట్టించుకుంటారని ఎద్దేవా చేశారు. మంత్రిగా అధికారంలో ఉన్నప్పుడు మోడీ లేదు - బోడీ లేదని చెప్పిన కేటీఆర్ కు ఇప్పుడు ప్రజాస్వామ్యం గుర్తొంచ్చిందా? అని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యం పట్ల కేటీఆర్‌లో వచ్చిన మార్పు పెద్ద జోక్ అంటూ ఎద్దేవా చేశారు. పదేండ్లు అధికారంలో ఉండి రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్రమంత్రులను కలవడానికి చేతగాని కేటీఆర్.. కేసుల మాఫీ కోసం కొత్త నాటకానికి తెరతీశాడని విమర్శించారు.

**నిబంధనలు ఉల్లంఘించి దోపిడీ..**

ఆర్ఆర్ఆర్ మంజూరీ అయి సంవత్సరాలు గడిచినా గడ్కరీని ఎందుకు కలవలేదని ప్రశ్నించారు. ఎందుకు పనులు ప్రారంభించాలని అడగలేదని అన్నారు. కేటీఆర్ ఢిల్లీ టూర్ పెద్ద డైవర్షన్ పాలిటిక్స్ అని విమర్శించారు. ఫార్మూల్ 1 రేస్ లో 50 కోట్ల రూపాయలు ఓరల్ ఇన్ స్ట్రక్షన్ తో ఇవ్వడం మీద ఏసీబీ కేసు బుక్ చేసేందుకు గవర్నర్ ప్రాసిక్యూషన్ కు అనుమతించాడనే భయంతోనే ఢిల్లీకి వెళ్లాడన్నారు. కేటీఆర్ ఫెమా, ఆర్బీఐ నిబంధనలు ఉల్లంఘించి రూపాయలను.. డాలర్లుగా మార్చి కన్సల్టెన్సీల కడుపు నింపాడని కామెంట్ చేశారు. హైదరాబాద్ పేరు చెప్పి.. అడ్డంగా దోపిడీకి తెరతీసిన దోపిడీరావు కేటీఆర్ అని మండిపడ్డారు. కేటీఆర్ తెచ్చింది ఒరిజినల్ ఫార్మూలా 1 కాదు.. పెద్ద డూప్లికేట్ అంటూ వ్యాఖ్యానించారు.

**కలెక్టర్‌పై దాడి చేసింది బీఆర్ఎస్ కార్యకర్త..**

కొడంగల్ లో కలెక్టర్ మీద దాడి చేసింది బీఆర్ఎస్ కార్యకర్త అని ఆరోపణలు చేశారు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి. డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగంగానే ఈ దాడికి పాల్పడ్డారని తెలిపారు. రాష్ట్రంలో తాము అధికారంలోకి వచ్చేవరకు ఉద్యోగులకు 15 తారీఖు కూడా జీతాలు ఇచ్చే పరిస్థితి లేదని, పెన్షనర్లకు 15 తారీఖు పెన్షన్ ఇచ్చే పరిస్థితి లేదని చెప్పారు. ఇన్ని ఇబ్బందుల్లో కూడా 22 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేశామని, కోట్లమంది అక్కా చెల్లెళ్లకు ఉచితంగా బస్సుల్లో ప్రయాణించేలా చేశామన్నారు. రూ. 500 లకే గ్యాస్ సిలిండర్లు ఇచ్చామని, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు ఇచ్చామన్నారు. తెలంగాణ ఆర్థిక పరిస్థితి మేధావులకు తెలుసని, పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ గెలిచేలా సహకరించినందుకు.. తనను ఫార్ములా స్కాం నుంచి తప్పించమని అమిత్ షాను కలవడానికి కేటీఆర్ ఢిల్లికి వెళ్లారని అన్నారు.

vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

బుధవారం,
13.11.2024
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



## సిపిఎం మండల కార్యదర్శిగా చలకాని మల్లయ్య

**శాలిగౌరారం, విశాలభారతి:**



మండలం అంబారిపేట గ్రామానికి చెందిన చలకాని మల్లయ్య రెండవ సారి శాలిగౌరారం మండల సిపిఎం పార్టీ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల కమిటీ సభ్యులుగా మక్క బుచ్చి రాములు, ఎర్ర రమేష్,కారింగుల వెంకన్న, సైదుల శీను, గుండాల సత్యనారాయణ,తేలుకుంట్ల జగన్,దాసరి దేవచిత్తం,బట్ట రామచంద్రు, సిర్పంగి అంజి, దండ సోమిరెడ్డి,షేక్ ఇస్మాయిల్,బట్ట అవనిజ, మారోజు సోమలక్ష్మి ప్రత్యేక ఆహ్వానితులుగా కల్లూరి లింగయ్య, డెంకల లింగయ్యలు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి చలకాని మల్లయ్య మాట్లాడుతూ మండల ప్రజా సమస్యల సాధన కోసం కృషి చెస్తానని, తన ఎన్నికకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## జార్ఖండ్‌లో నేడు తొలిదశ ఎన్నికలు

**విశాలభారతి, నేషనల్ బ్యూరో:**జార్ఖండ్‌లో తొలి దశ అసెంబ్లీ ఎన్నికలు బుధవారం జరగనున్నాయి. నేడు 43 స్థానాల్లో పోలింగ్‌కు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకూ పోలింగ్‌కు అనుమతిస్తారు. అయితే కొని బూత్‌ల్లో సాయంత్రం 4 గంటల వరకే పోలింగ్ జరగనుంది. భద్రత కోసం 200కుపైగా కంపెనీల భద్రత దళాలను మోహరించారు. బుధవారం దేశవ్యాప్తంగా మరో 31 అసెంబ్లీ స్థానాలు, కేరళలో వయనాడ్ లోక్‌సభ స్థానానికి ఉప ఎనిక నిర్వహించనున్నారు. ఉత్తరప్రదేశ్‌లో తొమ్మిది, రాజస్థాన్‌లో ఏడు, పశ్చిమ బెంగాల్‌లో ఆరు, అస్సాంలో ఐదు, బీహార్, పంజాబ్‌ల్లో నాలుగేసి స్థానాలు, కర్ణాటకలో మూడు, కేరళ, మధ్యప్రదేశ్‌ల్లో రెండేసి స్థానాలకు, ఛత్తీస్‌గఢ్, గుజరాజ్, మేఘాలయలో ఒకొక్క స్థానానికి ఉప ఎన్నిక నిర్వహిస్తున్నారు.

## సిపిఎం మండల కార్యదర్శిగా కందగట్ల అనంత ప్రకాష్

**పాలకీడు, విశాలభారతి:**



గుడుగుంట్ల పాలెంలో జరిగిన సిపిఎం పార్టీ మూడవ మండలం మహాసభలు మూడవసారి మండల కార్యదర్శిగా ఏకగ్రీవంగా కంద గట్ల అనంత ప్రకాష్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కందగట్ల అనంత ప్రకాష్ మాట్లాడుతూ మండలంలో సిపిఎం పార్టీ విస్తరణకు బలోపేతానికి కృషి చేస్తానని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు నిర్వహిస్తామని, నా ఎన్నికకు సహకరించిన రాష్ట్ర జిల్లా నాయకత్వానికి మరియు మండల కమిటీ హాజరైన ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. నాతో పాటు మండల కమిటీ సభ్యులుగా పగడాల మట్టేష్, మాతంగి ఏసురత్నం, గుర్రం ధన మూర్తి,ఎర్రడ్ల మల్లారెడ్డి, దిద్దకుంట్ల పురుషోత్తం రెడ్డి,వెంకటేశ్వర్లు, దొంగల వెంకటయ్య,వడ్డే సైదయ్య, ఆర్లపూడి వీరభద్రం,నన్నె పంగ రమేష్, దిద్దకుంట్ల సృజన ఎన్నికయ్యారు.

# హామీలు అమలు చేసే వరకు బీఆర్ఎస్ వదలదు

- లక్షతో పాటు తులం బంగారం ఇవ్వాలి
- ఎమ్మెల్యే వేముల డిమాండ్
- పోలీసులకు, కాంగ్రెస్ నాయకులకు మధ్య వాగ్వాదం

**బాల్కొండ, విశాల భారతి**



భీమ్‌గల్ మండల కేంద్రంలోని సహస్ర ఫంక్షన్ హాల్ లో మండలానికి చెందిన 224 లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ,షాది ముబారక్ చెక్ ల పంపిణీ కార్యక్రమాన్ని అధికారులు అట్టహాసంగా నిర్వహించారు. ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీకి చెందిన వారు కావడంతో కార్యక్రమం దగ్గర కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు అక్కడి చేరుకొని ఇరు పార్టీలకు చెందిన నినాదాలు చేశారు. దాంతో అక్కడి వాతావరణం వేడెక్కింది. ఇదంత గ్రహించిన అధికారులు,పోలీసులు అప్రమత్తం అయ్యారు.కేవలం లబ్దిదారులకు మాత్రమే ఫంక్షన్ హాల్ లోకి అనుమతి ఇచ్చి,ఇరు పార్టీలకు చెందిన నాయకులను,కార్యకర్తలను హాల్ బయటనే ఉంచి తలుపులు వేసి ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి చేతుల మీదుగా చెక్కులను పంపిణీ చేశారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పేదింటి ఆడబిడ్డ పెళ్లి అయితే ఆ కుటుంబం ఇబ్బంది పడకూడదు అన్న ఉద్దేశ్యంతో ఈ పథకాన్ని ప్రారంభించారని తెలిపారు. మొదట 50 వేలతో ప్రారంభించి లక్ష నూట పదహారు రూపాయలకు పెంచారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 11 నెలలు దాటింది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం లక్షతో పాటు తులం బంగారం ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని,అలాగే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి ఇప్పటి వరకు ఈ ప్రభుత్వం చెక్ లు పంచిన ప్రతి ఒక్క లబ్దిదారునికి తులం బంగారం కూడా ఇవ్వాలని కోరారు.ఒక వైపు తాను చెక్ లు పంచుతూ ఉంటే కాంగ్రెస్ నాయకులు జై రేవంత్ రెడ్డి అని నినాదాలు చేస్తున్నారు. ఎం సాధించారని కాంగ్రెస్ వాళ్ళు నినాదాలు చేస్తున్నారని ప్రశ్నించారు.తులం బంగారం హామీ నెరవేరిందా,2500 మహాలక్ష్మి ఇస్తున్నారా,4000 పెన్షన్ ఇస్తున్నారా, రైతులకు రుణమాఫీ చేశారా,పంట కొనుగోలు చేస్తున్నారా,500 బోనస్ ఇస్తున్నారా,రైతు భరోసా ఏమైంది అని నిలదీశారు. దిలీసుఖ్ నగర్ లో విమానాలు తయారీ, హైదరాబాద్ కి మూడు దిక్కుల సముద్రం,అంటూ పొంతన లేని అడ్డగోలు మాటలు మాట్లాడే సిఎం రేవంత్ రెడ్డి తీరులాగే ఇక్కడి కాంగ్రెస్ నాయకులు ప్రవర్తిస్తున్నారని ఎద్దేవా చేశారు. ఇప్పుడు ఎన్నికలు వస్తే ప్రజలు మీకు కర్రు కాల్చి వాతలు పెట్టడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. మీ పిట్ట అరుపులకు భయపడే వారు ఎవరు లేరని ,మీరు ఇక్కడ అరిచే అరుపులు ఏవో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడానికి సిఎం రేవంత్ రెడ్డి దగ్గరికెళ్లి అరవాలని కాంగ్రెస్ నాయకులకు హితవు పలికారు.ఎన్నికలో ఇచ్చిన హామీలు అమలు అయ్యే వరకు బీఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన మీ వెంట పడుతూనే ఉంటుంది అన్నారు.చెక్ లు పంచిన అనంతరం ఫంక్షన్ హాల్ నుండి బయటకు వెళ్లిన లబ్ధిదారులను కాంగ్రెస్ నాయకులు పిలుచుకుంటు బలవంతంగా వారికి ఇచ్చిన చెక్ లనే మరోసారి అందిస్తూ ఫోటోలు దిగారు.అంతలా చెక్ లు ఇచ్చి ఫోటోలు దిగే ముందు తులం బంగారం హామీ నెరవేర్చమని సిఎం రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ నాయకులు నిలదీయాలి అన్నారు.

**పోలీసులకు, కాంగ్రెస్ నాయకులకు మధ్య వాగ్వాదం:**

చెక్కుల పంపిణీ అనంతరం హాల్ లో ఎమ్మెల్యే వేముల,బీఆర్ఎస్ నాయకులతో కలిసి మీడియాతో మాట్లాడుతున్న సమయంలో హాలోకి ఒక్కసారిగా కాంగ్రెస్ నాయకులు దూసుకువచ్చి మిమ్మల్ని ఎందుకు హాల్ లోకి రానివ్వడం లేదు,వాళ్ళను ఎందుకు రానిచారని పోలీసులతో కొద్దిసేపు వాగ్వాదానికి దిగారు.జై కాంగ్రెస్,జై రేవంత్ రెడ్డి,ఎమ్మెల్యే గొ బ్యాక్ అంటూ నినాదాలు చేశారు. పోలీసులు సద్ది చెప్పడంతో ఎమ్మెల్యే,బీఆర్ఎస్ నాయకులు అక్కడి నుండి వెళ్లిపోవడంతో కాంగ్రెస్ నాయకులు శాంతించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కన్నె ప్రేమలత, వైస్ చైర్మన్ భగత్,కౌన్సిలర్లు బొదిరే నర్సయ్య, సతీష్,లింగం,కమ్మర్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ పలేపు నర్సయ్య,డైరెక్టర్లు కిష్టి చిన్న బాబాన్న, జీవన్, తహశీల్దార్ షబ్బీర్,రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఆత్మ స్థైర్యం కోల్పోవద్దు

**బాల్కొండ, విశాల భారతి**



బాసర ట్రిబుల్ ఐటీలో ఆత్మహత్య చేసుకున్న స్వాతి ప్రియ కుటుంబాన్ని ఎన్ఎస్యుఐ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు వరదబట్టు వేణు రాజ్, ఇర్ఫాన్ పరామర్శించారు. అనంతరం వేణురాజ్ ఇర్ఫాన్, మీడియాతో మాట్లాడుతూ స్వాతి ప్రియ మరణాన్ని జీర్ణించుకోలేక పోతున్నామని వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నామని అన్నారు. స్వాతి ప్రియ తల్లిదండ్రులతో మాట్లాడినప్పుడు తను చాలా బాగా చదువుతుందని క్రమశిక్షణ కలిగిన అమ్మాయి అని,ట్రిబుల్ ఐటీ లోసీటు సాధించిందంటే చాలా ప్రతిభ ఉన్న విద్యార్థి అని అర్థమైందని, అలాంటి ఉజ్వల భవిష్యత్తు ఉన్న స్వాతి ప్రియ వ్యక్తిగత కారణాలవల్ల ఆత్మహత్య చేసుకోవడం మమ్మల్ని తీవ్రంగా కలిచి వేసిందని అన్నారు. విద్యార్థులు ఎవరైనా జీవితంలో ఎదురయ్యే సమస్యలను ధైర్యంగా ఎదుర్కోవాలని ప్రతిదానికి ఆత్మహత్య సమాధానం కాదని మీపై ఆశలు పెంచుకున్న మీ తల్లిదండ్రులు కుటుంబ సభ్యుల నమ్మకాన్ని, కలల్ని ఆశయాలని అర్థాంతరంగా ఆత్మహత్య చేసుకొని వారికి కడుపుకోతను మిగిల్చొద్దని తెలిపారు. స్వాతి ప్రియ ఆత్మహత్య పై విచారణ చేపట్టాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. స్వాతి ప్రియ నిజంగానే వ్యక్తిగత కారణాలతో ఆత్మహత్య చేసుకుందా లేకపోతే ఎవరైనా స్నేహితులు, బంధువులు, ఇతర వ్యక్తులు గాని వేధింపులకు గురి చేశారా, లేకపోతే వారి తల్లిదండ్రులకు ఎవరిపైన నైనా అనుమానం ఉంటే వారందరిని విచారణ జరిపిస్తామని, స్వాతి ప్రియ ఆత్మహత్యపై ఏమైనా అనుమానాలు ఉంటే రాష్ట్ర ప్రభుత్వం పారదర్శకంగా విచారణ చేపట్టి బాధిత కుటుంబానికి న్యాయం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్యుఐ నాయకులు సాయికిరణ్, హరీష్, శివ,తదితరులు పాల్గొన్నారు.



## అడ్డగోలుగా మట్టి తవ్వకాలు

- పట్టించుకోని అధికారులు
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న స్థానికులు

**భీమదేవరపల్లి విశాల భారతి**

సహజ వనరులను కాపాడాల్సిన అధికారులు పట్టించుకోక పోవడంతో కొండలైన కరుగుతాయ నెందుకు ఇది నిదర్శంగా మారింది. మండల పరిధిలోని గట్ల నర్సింగాపూర్, ముస్తాఫా పూర్ కొత్తపల్లి తండా శివారు సమీపంలో ఉన్న గుట్టలను కొందరు స్వార్ధపరులు తమ స్వప్రయోజనాల కోసం కొండలను తవ్వి మట్టిని దోచుకుంటున్నారు. ఈ తతంగం యథేచ్ఛగా జరుగుతున్నా అధికారులు మాత్రం చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలున్నాయి. ఈ మట్టిని తవ్వుకునేందుకు ఎలాంటి అనుమతులు లేవు. దీంతో రాత్రికి రాత్రే మట్టిని తవ్వుకుపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## వణుకు పుట్టిస్తోంది..

- రాష్ట్రంలో పంజా విసురుతున్న చలి
- భారీగా తగ్గుతున్న రాత్రి ఉష్ణోగ్రతలు
- మెదక్‌లో అత్యల్పంగా 14.8 డిగ్రీల సెల్సియస్

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణలో చలి తీవ్రత పెరుగుతోంది. గత పది రోజులుగా రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు దారుణంగా పడిపోయాయి. పలు జిల్లాల్లో రాత్రి ఉష్ణోగ్రతలు ఏకంగా 15 డిగ్రీల కంటే తక్కువ నమోదయ్యాయి. ఉత్తర, ఈశాన్య దిశ నుంచి వీస్తున్న గాలుల కారణంగా చలి ప్రభావం ఎకువగా ఉందని హైదరాబాద్ వాతావరణశాఖ అధికారులు వెల్లడించారు. చలికి తోడుగా భారీ పొగ మంచు ఉండటంతో రోడ్లపై వెళ్లే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సోమవారం మెదక్‌లో అత్యల్పంగా 14.8 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదు కాగా.. ఆదిలాబాద్‌లో 15.7 డిగ్రీల సెల్సియస్, పటాన్‌చెరులో 16.2, దుండిగల్‌లో 18, నిజామాబాద్‌లో 18.7, రామగుండం, హనుమకొండ, హకీంపేటల్లో 19, హైదరాబాద్‌లో 19.1 డిగ్రీల సెల్సియస్‌గా నమోదయ్యాయి. అయితే పగటి ఉష్ణోగ్రతలు మాత్రం సాధారణంగానే నమోదవుతున్నాయని వాతావరణశాఖ వెల్లడించింది.

## రేవంత్ అబద్ధాల కోరు

**మొదటిపేజీ తరువాయి**



కాంగ్రెస్ ప్రజలను మభ్యపెట్టిందన్నారు. యువత, రైతులు, మహిళలు, కార్మికులు, ఉద్యోగులు ఇలా అందరూ మోసపోయారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ జోడీ తెలంగాణ ప్రజలను ఎలా మోసం చేశారో, అదే తరహాలో మహారాష్ట్రలో కూడా ప్రజల్ని మభ్యపెట్టాలని చూస్తున్నారన్నారు.

తెలంగాణ, కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వాలు కాంగ్రెస్ పార్టీకి ఏటీఎంగా మారాయని ఆరోపించారు. 'ఆర్ఆర్' ట్యాక్స్ పేరుతో ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు. దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా తెలంగాణ నుంచి తెచ్చి మిగిలిన చోట్ల ఖర్చు పెడుతున్నారన్నారు. రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేస్తామని, అప్పులు కట్టవద్దని చెప్పి... ఇప్పుడు వారిని మోసం చేశారని మండిపడ్డారు. ఒక్క ఇందిరమ్మ ఇంటికి శంకుస్థాపన చేయలేదు... కానీ హైదరాబాద్‌లో మాత్రం మూసీ పేరుతో దశాబ్దాలుగా ఉంటున్న వారిని గెంటి వేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

తెలంగాణలో ఇచ్చిన హామీలు అమలు చేయని కాంగ్రెస్ నేతలు మహారాష్ట్రకు వచ్చి అమలు చేశామని చెప్పడం విడ్డూరమన్నారు. గ్రూప్ పరీక్షల నోటిఫికేషన్ ఇస్తామని చెప్పి జాబ్ క్యాలెండర్ విడుదల చేశారని... కానీ ఒక్క నోటిఫికేషన్ రాలేదన్నారు. తెలంగాణ ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ మహారాష్ట్ర ప్రజలను మోసం చేసేందుకు సిద్ధపడిందని విమర్శించారు. తెలంగాణలో కాంగ్రెస్ అభివృద్ధి చేసిందని నిరూపిస్తానంటే ముంబై ప్రెస్ క్లబ్ ఎదుట తాము చర్చకు సిద్ధమని సవాల్ చేశారు. పదేళ్ల పాటు తెలంగాణను బీఆర్ఎస్ లూటీ చేస్తే... ఇప్పుడు కాంగ్రెస్ చేస్తోందన్నారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో అప్పటి ప్రతిపక్ష నేత రేవంత్ రెడ్డి సహా, పలువురు ప్రముఖులు, వ్యాపారుల ఫోన్లు ట్యాపింగ్ చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. వారి నుంచి అక్రమంగా వందల కోట్లు డబ్బులు వసూలు చేసినట్లు అభియోగాలు ఉన్నాయి. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే.. ఈ వ్యవహారంపై సీరియస్‌గా దృష్టి పెట్టిన రేవంత్ సర్కార్.. పలువురు పోలీస్ అధికారులకు నోటీసులు జారీ చేయటంతో పాటు అరెస్టులు చేసింది. ఎస్‌బీఐ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు నేతృత్వంలోని బృందం ఈ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కీలకంగా వ్యవహరించినట్లు గుర్తించారు. అయితే మొదటి సారిగా ఈ కేసులో ఓ మాజీ ఎమ్మెల్యేకు సోమవారం పోలీసులు నోటీసులు జారీ చేశారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యకు పోలీసులు నోటీసులు జారీ చేశారు. ఈ కేసులో నిందితుడిగా ఉన్న పోలీస్ ఉన్నతాధికారి తిరుపతన్నతో లింగయ్యకు ఫోన్ కాంటాక్ట్స్ ఉండటంతో విచారణకు రావాలని జూబ్లీహిల్స్ పోలీసులు నోటీసుల్లో పేర్కొన్నారు. ఇక ఇదే కేసులో మరో నలుగురు బీఆర్ఎస్ మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలకు సైతం నోటీసులు జారీ చేసినట్లు తెలుస్తోంది. నోటీసులు అందుకోనున్న వారిలో ఉమ్మడి మహబూబ్‌నగర్, నల్గొండ, వరంగల్‌జిల్లాలకు చెందిన నలుగురు మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు ఉన్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో తర్వాత ఎవరికి నోటీసులు వస్తాయోనని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధుల్లో టెన్షన్ నెలకొంది.

## రైతు భరోసా నిధులొస్తున్నాయ్

**మొదటిపేజీ తరువాయి**



ఖాతాల్లో పంట పెట్టుబడి సాయం అందిస్తామని చెప్పారు. ఇప్పటికే ఈ పథకం అమల కోసం మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఉపసంఘం నివేదిక రాగానే.. వీలైనంత త్వరలో రైతుల ఖాతాల్లో పెట్టుబడి సాయం డబ్బులు జమ చేస్తామన్నారు. తాము అధికారంలోకి వచ్చిన 11 నెలల కాలంలోనే ఎన్నికల హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని చెప్పారు.

**ఎకరాకు రూ.15వేలు చెల్లింపు**

పంట పెట్టుబడి సాయం కింద ఎకరానికి రూ.15 వేల నగదును త్వరలోనే వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తామన్నారు. నవంబర్ 14 నుంచి డిసెంబర్ 9 వరకు తెలంగాణలో ప్రజా విజయోత్సవ కార్యక్రమాలు చేపడుతున్నట్లు మంత్రి తుమ్మల వెల్లడించారు. తమ పాలనకు ఏడాది పూర్తి అవుతున్న సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలోనే రైతులకు రైతు భరోసా పంట పెట్టుబడి సాయం అందించనున్నట్లు చెప్పారు. మంత్రి ప్రకటనతో అన్నదాతల్లో ఆనందం వెల్లువిరుస్తోంది.

కాగా, గత ప్రభుత్వం రైతు బంధు పేరుతో పంట పెట్టుబడి సాయం అందించింది. ఎకరాకు రూ. 10 వేల చొప్పున రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేశారు. ఖరీఫ్, రబీ సీజన్ల వారీగా రెండు విడతల్లో రూ.5 వేల చొప్పున మొత్తం ఎకరాకు రూ.10 వేలు రైతుల ఖాతాల్లో జమ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇదే పథకాన్ని రైతు భరోసా పేరుతో తీసుకొచ్చింది. ఎకరానికి రూ. 15 వేలు రెండు విడతల్లో జమ చేయనున్నారు.


విశాల భారతి
తెలుగు దిన పత్రిక
బుధవారం,
13.11.2024
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com
4
vishalabharathi Telugu Daily



# ఆగని ఇసుక అక్రమ దందా

- చోద్యం చూస్తున్న అధికారులు

నర్సింహులపేట, విశాలభారతి:




మండల కేంద్రంతో పాటు, మండలంలోని ఫకీరతండా, కౌసల్యదేవిపల్లి, రామన్నగూడెం గ్రామాల ఆకేరు నుండి యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా కొనసాగుతున్నది. సంబంధిత ప్రభుత్వ విభాగాలు నిఘా పెట్టకపోవడంతోనే కొందరు ఇసుక వ్యాపారులు ధనార్జనే ధ్యేయంగా, ఎలాంటి అనుమతులు లేకుండా ఇష్టారాజ్యంగా ఇసుక దందాను కొనసాగిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఫకీరతండా, కౌసల్యదేవిపల్లి, రామన్నగూడెం గ్రామాల వాగుల నుంచి రాత్రికి రాత్రే జిల్లా సరిహద్దును దాటుకోని రోజుకు పదుల సంఖ్యలో మండల కేంద్రంతో పాటు, పలు గ్రామాలకు అర్ధరాత్రి నుంచి మొదలుకుని తెల్లవారుజాము వరకు ఇసుక వాహనాలు తరిలిపోతున్నాయి. మండలంలోని పలు గ్రామాల శివారుల్లో వ్యాపారులు ఇసుకను నిల్వ చేసి రాత్రి వేళల్లో వాహనాల్లో తరలిస్తున్నట్లు సమాచారం. ఇసుక వ్యాపారులు గుట్టుచప్పుడు కాకుండా అర్ధరాత్రి నుంచి మొదలుకుని తెల్లవారుజాము వరకు జన సంచారం లేని సమయంలో యథేచ్ఛగా ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్నారు. రాత్రి వేళల్లో పలు గ్రామాలల్లోని కాలనీల నుంచి ఇసుక ట్రాక్టర్‌లు వెళ్తున్నాయని, వాహనాల శబ్దానికి నిద్ర పట్టడం లేదని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. ఇసుక వాహనాలు ఓవర్ స్పీడ్‌తో వెళ్తుండటంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇసుక రవాణా సక్రమమే అయితే పగటి వేళల్లో తరలించకుండా రాత్రి వేళలో ఎందుకు తరలిస్తున్నారని పలు గ్రామాల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఎవరైనా ఫిర్యాదు చేస్తే రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదని పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి.



# సమగ్ర సర్వే పటిష్టంగా నిర్వహిస్తున్న ఎన్యూమ లెటర్స్

- కుటుంబ సర్వే సంపూర్ణంగా నిర్వహించాలి
- ఎంపీఓ శ్రీకాంత్ నాయుడు

వాజేడు, విశాలభారతి:

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుల గణన సమగ్ర కుటుంబ సర్వే వాజేడు మండల కేంద్రంలోని వివిధ గ్రామాల్లో ఏన్యుమ లెటర్స్ పూర్తిస్థాయిలో బాధ్యతగా సర్వే నిర్వహిస్తున్నారు. గ్రామాలలో ప్రతి కుటుంబం దగ్గరికి వెళ్లి ఆ యజమానికి సర్వే యొక్క వివరములు క్లుప్తంగా తెలియజేస్తూ ఆ కుటుంబ సభ్యుడి తెలియపరిచిన ప్రతి విషయాన్ని సమగ్ర కుటుంబ సర్వే ఫారం నందు ఎటువంటి తప్పిదములు లేకుండా పూర్తిస్థాయిలో సమాచారాన్ని రాస్తున్నారు. నాదే విధంగా వాజేడు ఎంపీ ఓ శ్రీకాంత్ నాయుడు పలు గ్రామాలను సందర్శించి తనిఖీ నిర్వహించారు. విధుల పట్ల ఎటువంటి నిర్లక్ష్యం చేయకుండా పూర్తి బాధ్యతగా సమగ్ర కుటుంబ సర్వేను పూర్తి చేయాలని వాజేడు ఎంపిఓ శ్రీకాంత్ నాయుడు, ఆర్ఐ తెలియజేశారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన అభినవ్ రెడ్డి

మరిపెడ, విశాలభారతి:

మండలంలోని పురుషోత్తమాయగూడెంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రామ సమైక్య సంఘం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కాంగ్రెస్ డోర్నకల్ నియోజకవర్గ యువ నేత నూకల అభినవ్ రెడ్డి మంగళవారం ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల మేలు కోరే ప్రభుత్వామని అన్నారు.గ్రామాల్లో దళా రులకు ధాన్యం విక్రయించి నష్టపోవద్దని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువచ్చి మద్ధతు ధర పొందా లని సూచించారు. గ్రేడు ఏ ధాన్యానికి రూ. 2320, సాధారణ ధాన్యానికి రూ.2300 మద్దతు ధరను ప్రభుత్వం చెల్లిస్తుందని తెలిపారు. ధాన్యానికి మద్దతు ధర పలకాలంటే నాణ్యత ప్రమాణాలు పాటించాలని తెలిపారు. రైతులు ధాన్యాన్ని తీసుకొచ్చేటప్పుడు పూర్తిగా ఎండబెట్టి, మట్టిపెల్లలు, తేమ లేకుండా చూసుకోవాలన్నారు. రైతుల మేలు కోసమే ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రా లను ఏర్పాటు చేస్తుందని, ఇట్టి కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో వీరాసింగ్, ఎపిఎం రాములు, తదితరులు పాల్గొన్నారు.



# కలెక్టర్ పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

పినపాక తహశీల్దార్ అద్దంకి నరేష్

పినపాక, విశాలభారతి :

తెలంగాణలో సీఎం సొంత జిల్లా వికారాబాద్ లో కలెక్టర్ ప్రతీక్ జైన్ పై దాడి ఘటన కలకలం రేపింది. ఆయనతో పాటు కొడంగల్ ఏరియా డెవలప్ మెంట్ అథారిటీ స్పెషల్ అధికారి వెంకట్ రెడ్డిపై గ్రామస్థులు మూకుమ్మడిగా దాడికి పాల్పడిన ఘటన తెలంగాణ రాష్ట్రంలో కలకలం రేపింది. తాజాగా ఈ ఘటనలో పోలీసులు అరెస్ట్ ల పర్వానికి తెరలేపారు. ఆ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పై లగచర్ల గ్రామస్తులు దాడి చేయడం బాధాకరమని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని పినపాక తహశీల్దార్ కార్యాలయం అధికారులు, సిబ్బంది అన్నారు. ఈ దాడికి నిరసనగా మంగళవారం పినపాక మండల తహశీల్దార్ కార్యాలయ ఉద్యోగులంతా నల్లబ్యాడ్జీలు ధరించి విధులలో పాల్గొన్నారు. ఈ నిరసనలో తహశీల్దార్ అద్దంకి నరేష్, డిప్యూటీ తహశీల్దార్ సమ్మయ్య, రెవిన్యూ ఇన్స్పెక్టర్ రమేష్, సీనియర్ అసిస్టెంట్ రమేష్,సర్వేయర్ నరేష్, సురేష్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## టామ్ కామ్ ద్వారా దుబాయిలో ఉద్యోగాలు

భీమదేవరపల్లి, విశాల భారతి




మండలంలోని నిరుద్యోగ యువతకు టామ్ కామ్ తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ లిమిటెడ్ ద్వారా దుబాయిలో వివిధ రకాల ఉద్యోగాలు చేయుటకు ఉద్యోగమేల నిర్వహిస్తున్నట్లు మండల పరిషత్ అధికారి వీరేశం ఒక ప్రకటనలో తెలిపారు. దీనిని మండలంలోని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈనెల శనివారం మండలంలోని ముల్కనూర్ రైతు వేదికలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని పేర్కొన్నారు.

# రైతన్నలు దేవుళ్ళు

- కాంగ్రెస్ రైతు పక్షపాతి
- కేసిఆర్ హయాంలో రాళ్లు, రోడ్లు, గుట్టలకు రైతుబంధు
- సన్న వడ్లకు బోనస్
- తాలు బాధ్యత రైతులదే
- కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

కల్వకుర్తి, విశాల భారతి



దేశానికి అన్నం పెట్టే అన్నదాతలు దేవుళ్ళతో సమానమని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు. ఆరు కాలం కష్టపడి సమాజంలోని ప్రతి జీవి కడుపు నింపేందుకు అనునిత్యం పని చేస్తున్న రైతన్నల రుణం ఎప్పటికీ తీరలేనిదని పేర్కొన్నారు. రైతన్నల కష్టాన్ని దృష్టిలో ఉంచుకొని రైతుల జీవితాల్లో వెలుగులు నింపడమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతిగా నిలుస్తూ, రూ. 2 లక్షల రుణమాఫీ చేసినట్లు పేర్కొన్నారు. మరింత మంది రైతులకు మాఫీ చేయాలని అదికూడా త్వరలో చేయనున్నట్లు తెలిపారు. దీనికి తోడు అన్నదాతను పండించిన సన్న రకం వడ్లకు ప్రతి క్వింటాల్ కు రూ. 500 బోనస్ ఇచ్చేందుకు ముందుకు వచ్చినట్లు తెలిపారు. దీంతో అన్నదాతలకు మరింత మేలు చేకూరనున్నట్లు తెలిపారు. 24 గంటల పాటు ఉచిత విద్యుత్ సరఫరా చేయడంతో పాటు, పేదలైన ప్రజలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500 సిలిండర్, మహిళలకు ఉచిత బస్ సౌకర్యం కల్పించిననట్లు కసిరెడ్డి పేర్కొన్నారు. కేసీఆర్ హయాంలో రైతు బంధు పేరుతో రోడ్లు, గుట్టలు, బీడు భూములకు డబ్బు పంపిణీ చేసి మిగులు బడ్జెట్ తో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చడం జరిగిందని అన్నారు. తాలు లేని ధాన్యాన్ని మిల్లర్ల వద్దకు తీసుకెళ్తే మంచి ధర వస్తుందని, రైతులు అందుకు అనుగుణంగా ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలన్నారు. కల్వకుర్తి రైతుల రుణం తీర్చుకోవడమే లక్ష్యంగా కల్వకుర్తిని సస్యశ్యామలం చేసేందుకు సాగునీరు అందించనున్నట్లు పేర్కొన్నారు. సన్నవడ్లకు బోనస్ ఇవ్వడం చారిత్రాత్మకం అని తెలిపారు. ఈ సందర్భంగా జీడిపల్లి నుంచి ఎల్లికట్ట వరకు వయా ఎల్లికట్ట తండా మీదుగా బీటీ రోడ్డు, వెంకటాపురం నుంచి ఎల్లికట్టకు బీటీ రోడ్డు ఏర్పాటు చేయాలని కసిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. అనంతరం గ్రామంలో నిర్వహిస్తున్న కుటుంబ సర్వే కార్యక్రమం జరుగుతున్న తీరును పరిశీలించారు. ప్రజలంతా ఎన్యుమరేటర్స్ కి సంపూర్ణ సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు బృంగి ఆనంద్ కుమార్, రాకేష్ రెడ్డి, గుమ్మకొండ రాములు, వెల్దండ పీఏసీఎస్ వైస్ చైర్మన్ వావిళ్ల సంజీవ్ యాదవ్, సురేందర్ రెడ్డి, రమాకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# సర్వే పరిశీలన

బాల్కొండ, విశాల భారతి

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కులగణ సర్వేను బాల్కొండ స్పెషల్ ఆఫీసర్ మెప్మా పిడి రాజేందర్ పరిశీలించారు. భీమ్‌గల్ పట్టణంలో వివిధ వార్డులలో చేపట్టిన సర్వే తీరును ఆయన పరిశీలించారు. సర్వే సూపర్వైజర్లను, ఎన్యుమర్లెటర్లు అడిగి వివరాలను తెలుసుకున్నారు. తప్పులు లేకుండా సర్వే నిర్వహించాలన్నారు. తప్పని సరిగా ఎన్యుమర్లెటర్లు సర్వేను తొందరగా పూర్తి చేయాలన్నారు. పట్టణంలోని ప్రతి వార్డులో ప్రతి ఇంటికి వెళ్లి సర్వే చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ వై రామకృష్ణ,మేనేజర్ నరేందర్, సూపర్వైజర్లు,మెప్మా ఆర్పీలు వార్డ్ ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రియుడితో కలిసి భర్తను హత్య చేసిన భార్య

- వివరాలు వెల్లడించిన నాగర్ కర్నూల్ ఎస్పీ

కల్వకుర్తి, విశాల భారతి

నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ మండలం ఎంజీ కాలనీ తండాకు చెందిన రాత్లావత్ రాజు (30) ఈనెల 8న తన వ్యవసాయ పొలంలో హత్యకు గురయ్యారు. ఘటనపై మంగళవారం నాగర్ కర్నూలు జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ రఘునాథ్ మీడియాకు వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ఎంజి కాలనీ తండాకు చెందిన రాత్లావత్ రాజు అతని భార్య హిమబిందు 9 సంవత్సరాల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నారు. వీరికి ఒక కుమారుడు కూతురు ఉంది. గత సంవత్సర క్రితం మృతుడి భార్య హిమబిందు మహేశ్వరం నియోజకవర్గం కళ్లెం చెరువు తండాకు చెందిన చంటితో అక్రమ సంబంధం పెట్టుకుంది. అతనితో తరచూ ఫోన్లో మాట్లాడుతూ ఉండేది. ఈ క్రమంలో ఈనెల ఏడవ తారీఖు రోజు మృతుడు రాజుకు తెలియడంతో.. ఇద్దరినీ మందలించాడు. మృతుడి భార్య హిమబిందు ప్రియుడు చంటి తో కలిసి ఎలాగైనా రాజును చంపి..అడ్డు తొలగించుకోవాలని పథకం వేశారు. చంటి అతని స్నేహితుడైన కుర్ర రాకేష్ కు అతనికి సహకరించాలని కోరాడు. ఈ నెల 7వ తేదీ సాయంత్రం ఒక సుత్తి కొని పొలంలో దాచి పెట్టారు. రాజు అతని భార్య హిమబిందు రాత్రి పొలం వద్దకు వెళ్లారు. ఇద్దరూ అక్కడే ఉన్న మంచం పై పడుకున్నారు. రాత్రి రెండు గంటల సమయంలో చంటి అతని స్నేహితుడు రాకేష్ వచ్చి హిమబిందువును లేపారు. దీంతో చంటి సుత్తితో రాజు తల భాగంపై కొట్టాడు. రాజు మేలుకోవడంతో హిమబిందు అతని స్నేహితుడు రాకేష్ ఇద్దరు కలిసి కాళ్లు చేతులు పట్టుకున్నారు. చంటి మరో నాలుగు సార్లు అతని తలభాగంపై కొట్టడంతో.. రాజు అక్కడికక్కడే మృతి చెందాడు. రాజు మృతదేహాన్ని అక్కడ నుంచి 100 మీటర్ల దూరంలో పడేశారు. మంచంపై రక్తపు మరకలు ఉండడంతో.. వాటిని నీటితో శుభ్రం చేసి మంచాన్ని పక్కన పెట్టారు. రక్తం అంటిన బెడ్ షీట్లు, సుత్తి తీసుకొని చంటి,రాకేష్ మహేశ్వరం వెళ్లిపోయారు. అనంతరం హిమబిందు వాళ్ళ భర్త రాజు కనిపించడం లేదని మృతుని అన్న లాలూ కు ఫోన్ చేసి చెప్పింది. ఎనిమిదవ తేదీన మృతుడి తండ్రి రాత్లావత్ వాస్య వెల్దండ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దర్యాప్తులో A1 మృతుని భార్య రాత్లావత్ హిమబిందు, A2 వడ్త్లావత్ చంటి, A3 కుర్ర రాకేష్‌లను అదుపులో తీసుకొని విచారించగా నేరం అంగీకరించారు. నిందితులనుంచి సుత్తి స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు మంగళవారం అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. ఈ కేసులో నిందితులను చాకచక్యంగా పట్టుకున్న వెల్దండ సిఐ విష్ణువర్ధన్ రెడ్డి, ఎస్సై కురుమూర్తి, సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.



# దొడ్డి కొమరయ్య విగ్రహ ఆవిష్కరణ

- ఘనంగా కురుమ యువ చైతన్య సమితి 5వ వార్షికోత్సవం
- దొడ్డి కొమరయ్య ఆశయాలను సాదిద్దాం

మునుగోడు, విశాల భారతి

తెలంగాణ సాయుధ పోరాటంలో దొడ్డి కొమరయ్య చేసిన సేవలు మరువలేనివని.. కురుమలు అంత కలిసి ఐక్యంగా పోరాటం చేయాలని బిఆర్ఎస్ పార్టీ భువనగిరి పార్లమెంట్ ఇంచార్జి క్యామ మల్లేష్ కురుమ అన్నారు. మంగళవారం కురుమ యువ చైతన్య సమితి ఐదవ వార్షికోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో దొడ్డి కొమరయ్య విగ్రహ ఆవిష్కరణను మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి,బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ కలిసి ఆవిష్కరించారు. అనంతరం మండల కేంద్రంలోని సత్య ఫంక్షనల్ హాల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికలు వచ్చినప్పుడు కురుమలు ఐక్యంగా ఉండి చట్టసభలో ఉండే విధంగా కృషి చేయాలన్నారు. కొంతమంది డబ్బులకు ఆశపడి అమ్ముడు పోవడం సరికాదన్నారు. రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో పార్టీలకు అతీతంగా కురుమలు అంత పోటీలో ఉండలాన్నారు. తెలంగాణ సాధన కోసం ప్రాణాలర్పించిన తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని ఆయన సేవలను కొనియాడారు. అనంతరం మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ కురుమల సాధనకు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది అన్నారు. అందరం కలిసి కురుమలు ఆశయ సాధన కృషి చేస్తామన్నారు. అనంతరం బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కురుమలకు రాబోయే మంత్రివర్గ విస్తరణలో మంత్రి పదవి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర షీప్స్&గోట్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డా.దూదిమెట్ల బాలరాజు యాదవ్, బిరెఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి, ధర్మ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు డాక్టర్ విశాదరన్ మహారాజ్, సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం,బిసి యువజన సంఘం జాతీయ అధ్యక్షుడు కనకాల శ్యామ్, కురుమ యువ చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షులు గొరిగె నరసింహ, కురుమ యువ చైతన్య సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు కుండే వెంకటేష్ కురుమ, కురుమ యువ చైతన్య సమితి నల్గొండ జిల్లా అధ్యక్షులు రావుల ఐలయ్య కురుమ,కురుమ యువ చైతన్య సమితి నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారు శంకర్ కురుమ, కురుమ యువ చైతన్య సమితి మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు మందుల సత్యం కురుమ, కేవైసీఎస్ మునుగోడు మండల అధ్యక్షుడు బండారు శ్రీను కురుమ,రాష్ట్ర అడ్వకేట్ నర్రి స్వామి కురుమ బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి కృష్ణ బీసీ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పానుగంటి విజయ్ బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు బూడిద లింగయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
బుధవారం,
13.11.2024
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com


## అయ్యప్ప స్వాములకు అన్నదానం

**అనంతగిరి, విశాలభారతి:**

మండల పరిధిలోని బొజ్జ గూడెం తండాలో శ్రీ హర హర పుత్ర అయ్యప్పస్వామి సన్నిధిలో అయ్యప్ప స్వాములకు అన్నదానం నిర్వహించారు. అన్నదాతగా గుగులోతు వాసు, పార్వతి మాలోతు ఉదయ్ దాతలు ముందుకు వచ్చి అయ్యప్పలకు జరుగుతున్న అన్నదానంలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రవి గురుస్వామి, స్వాములు, తదితరులు పాల్గొన్నారు.



# రైతుల ఖాతాలో 48 గంటల్లో డబ్బులు జమ కావాలీ

- కలెక్టర్ తేజస్ నందు లాల్ పవర్

**నూతనకల్, విశాలభారతి:**



కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కలెక్టర్ తేజస్ నందు లాల్ పవర్ తెలిపారు మంగళవారం మధ్యాహ్నం నూతనకల్ మండలంలోని ఏఎంసీ గోదాంలో గల గోనే బ్యాగుల నిల్వలను పరిశీలించారు. మద్దిరాల, తుంగతుర్తి, ఆత్మకూరు, అరవపల్లి మండలాల్లోని కొనుగోలు కేంద్రాలకు సంబంధించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఉండేందుకు 1.25 లక్షల గన్ని బ్యాగులు, సిద్ధంగా ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. నూతనకల్ మండలంలో ఐకెపి ద్వారా 12 కొనుగోలు కేంద్రాలు, పిఏసిఎస్ ద్వారా రెండు కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు జరుగుతున్నావని, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే 24 గంటలలో ట్యాబ్ లో ఎంట్రీ చేయాలని, రైతుల ఖాతాలో 48 గంటల్లో డబ్బులు జమ కావాలని రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు ఉండాలని కలెక్టర్ తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో జరుగుతున్న దాన్యం వివరాలను మిల్లుల వివరాలను ఆర్డిఓ వేణు మాధవరావును అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాస్,ఎంపీడీవో సునీత అధికారులు సిబ్బంది పాల్గొనారు.



## జాబ్ మేళాతో 53 మందికి ఉపాధి

- రాచర్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జాబ్ మేళ
- త్వరలో మాల్ గ్రామంలో మరో జాబ్ మేళ
- జాబ్ మేళాకు విశేష స్పందన

**ఇబ్రహీంపట్నం,విశాలభారతి :**

ప్రముఖ ఎలక్ట్రానిక్ మ్యానుఫ్యాక్చరింగ్ కంపెనీ నిర్వహించిన జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. యాచారం మండలంలోని నందివనపర్తి గ్రామం జ్యోతి ఎడ్యుకేటెడ్ యూత్ అసోసియేషన్ ఆవరణలో మంగళవారం మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించారు. ఈ జాబ్ మేళాకు నిరుద్యోగులు 70 మందికి పైగా హాజరయ్యారని అందులో 53 మందిని ఎంపిక చేసినట్టు ఆ కంపెనీ ఉద్యోగి కృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా రాచర్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉద్యోగస్తులుగా ఎదిగేందుకు శిక్షణ ఇస్తారని చెప్పారు. యువత సమాయాన్ని వృధా చేయకుండా వచ్చిన ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. మాల్ గ్రామంలో త్వరలో మరో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఎన్ రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బిలకంటి చంద్రశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నేతలు సురేందర్ రెడ్డి , మూడేడ్ల వెంకట్ రెడ్డి , వరికుప్పల సుధాకర్, ప్రవీణ్ రెడ్డి, నెర్ర భాష , రామకృష్ణ (ఆర్ కే), షాహిద్ , కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు నెర్ర శ్రీశైలం , జ్యోతి ఎడ్యుకేటెడ్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎ. శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## 29న జరిగే బహిరంగ సభను జయప్రదం చేయండి

- సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎల్లూరి గోవింద్

**సూర్యాపేట, విశాల భారతి**

సిపిఎం పార్టీ సూర్యాపేట జిల్లా తృతీయ మహాసభల సందర్భంగా నవంబర్ 29న గాంధీ పార్కులో జరిగే బహిరంగ సభకు వేలాదిగా తరలిరావాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎల్గూరి గోవిందు పిలుపునిచ్చారు. మంగళవారం సూర్యాపేట పట్టణంలోని సీతారాంపురం ఎర్రజెండాల దగ్గర జరిగే సిపిఎం జిల్లా మహాసభల కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించి మాట్లాడుతూ నవంబర్ 29న సూర్యాపేట జిల్లా కేంద్రంలోని గాంధీ పార్క్ లో వేలాది మందితో బహిరంగ సభ జరుగుతుందన్నారు. ఈ బహిరంగ సభకు సూర్యాపేట వన్ టౌన్ నుండి వందలాది మందిని సమీకరణ చేస్తున్నట్లు చెప్పారు. 12 సంవత్సరాల తరువాత సూర్యాపేట పట్టణంలో సిపిఎం పార్టీ జిల్లా మహాసభలు జరుపుకోవడం సంతోషదాయకం అన్నారు. నవంబర్ 29న గాంధీ పార్క్ లో జరిగే బహిరంగ సభకు సిపిఎం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యురాలు బృందా కారత్, బీవీ రాఘవులు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శితమ్మినేని వీరభద్రం సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, మల్లు లక్ష్మిలు హాజరవుతున్నారని అన్నారు. నవంబర్ 30, డిసెంబర్ 1 తేదీలలో 500 మంది ప్రతినిధులతో సుమంగళి ఫంక్షన్ హాల్ లో మహాసభలు జరుగుతాయని చెప్పారు. ఈ మహాసభల విజయవంతానికై ప్రజలంతా హార్దికంగా, ఆర్థికంగా సహాయ సహకారాలుఅందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీవన్ టౌన్ కార్యదర్శి వల్లపు దాసు సాయికుమార్, పట్టణ కమిటీ సభ్యులు మామిడి పుల్లయ్య, షేక్ జహంగీర్, వట్టె ఎర్రయ్య, అర్వపల్లి లింగయ్య,పిల్లల సతీష్, కప్పల సత్యం,గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్యుమరేటర్లకు తగు సమాచారం ఇవ్వండి

- బి. శ్రీనివాస్

**సూర్యాపేట, విశాల భారతి**



సూర్యాపేట పట్టణంలో నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా ఇంటికి వచ్చేటువంటి ఎన్యుమరేటర్లకు వారు అడిగిన దానికి సరైన సమాచారం ఇచ్చి సర్వే విజయవంతానికి కృషి చేయాలని మున్సిపల్ కమిషనర్ బి. శ్రీనివాస్ అన్నారు. మంగళవారం పట్టణంలోని వివిధ వార్డులలో సర్వే జరుగుతున్న తీరుని పరిశీలించారు. మీ ఇంటి వద్దకు వచ్చే ఎన్యుమరేటర్లకు ఆధార్, రేషన్ కార్డ్, పట్టాదార్ పాస్ బుక్ నెంబర్లు తెలపాలన్నారు. ఎవరు కూడా ఎటువంటి జిరాక్స్ కాపీలు ఇవ్వనవసరం లేదు అని అడిగిన సమాచారం తెలియజేస్తే సరిపోతుంది అన్నారు సర్వేలో భాగంగా ఇంటి ముందు స్టిక్కర్ వేయకుంటే లేదా స్టిక్కర్ వేసే సమయంలో మీరు అందుబాటులో లేకుంటే సంబంధిత వార్డ్ ఆఫీసర్ కు తెలియజేస్తే వారు ఎంట్రీ చేయించునన్నారు . ఈ కార్యక్రమంలో మున్సిపల్ డి ఈ సత్య రావు, డీలింగ్ అసిస్టెంట్ గోపారపు. రాజు,ఎం.డీ. గౌస్ ఉద్దీన్, ఎస్ ఎస్ ఆర్ ప్రసాద్ ,ఇ మనోజ్ తదితరులు పాల్గొన్నారు.



## రైతుల నుంచి ప్రతి గింజ కొంటాం

**తుర్కయంజాల్, విశాలభారతి:**

ప్రభుత్వం రైతుల వద్దనుండి ప్రతీ గింజ కొనుగోలు చేస్తుందని టెస్కాబ్ వైస్ ఛైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య అన్నారు. మంగళవారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ కోహెడ గ్రామం లో డిస్ట్రిక్ట్ కో ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధన్యం కొనుగోలు కేంద్రాలను కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించారు. అనంతరం రైతులతో మాట్లాడుతూ వోడ్ల కొనుగోలు పై రైతుల సందేహాలకు వివరణ ఇచ్చారు, ప్రతి గింజ ప్రభుత్వం కొంటుందని, అలాగే ధాన్యం బస్తాలు ఉచితంగా కేంద్రం వద్ద ఇస్తారు అని రైతులకు తెలియజేసారు.ఈ కార్యక్రమం లో డీసీఎంస్ చైర్మన్ కృష్ణ రెడ్డి, తుర్కయంజాల్ పీ ఏ సీ ఎస్ వైస్ చైర్మన్ కొత్త రాంరెడ్డి, డైరెక్టర్లు లక్ష్మారెడ్డి, సంజీవ్ రెడ్డి, కృష్ణ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, అసిస్టెంట్ రిజిస్టర్ రవి కుమార్, మండల అగ్రికల్చర్ ఆఫీసర్,మానిటరింగ్ ఆఫీసర్ గోపినాథ్ రైతులు పాల్గొన్నారు.



## విద్యార్థినీలకు 'పొదెం' భరోసా

- లక్ష్మీనగరం ఈఎంఆర్ఎస్ స్కూల్ సందర్శన
- స్టూడెంట్స్ విద్యా ప్రగతికి కృషి సల్పాలి
- రాష్ట్ర అటవీ అభివృద్ధి శాఖ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య

**దుమ్ముగూడెం, విశాలభారతి:**

లక్ష్మీ నగరం ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ (ఈ.ఎం.ఆర్.ఎస్ )ను తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి శాఖ కార్పొరేషన్ చైర్మన్, భద్రాచలం మాజీ శాసనసభ్యులు పొదెం వీరయ్య, గిరిజన గురుకులాల ప్రాంతీయ సమన్వయ అధికారి కె.నాగార్జున రావుతో కలిసి మంగళవారం ఉదయం సందర్శించారు.ఇటీవల ఈ రెసిడెన్షియల్ స్కూల్లో ఓ విద్యార్థిని ఆత్మహత్యాయత్నం సంఘటన నేపథ్యంలో పొదెం వీరయ్య ఈ స్కూల్ ని సందర్శించడం గమనార్హం. ఆర్.సి.ఓ కె నాగార్జున రావుని తీసుకొని ఈ స్కూలుకు వెళ్లి మరీ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినీలతో, స్టాఫ్ తో విడివిడిగా సమావేశమై పొదెం వీరయ్య అనేక సంఘటనలకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి అంశాన్ని కులంకషంగా విని, అనేక వివరాలను ఆయన రాబట్టారు. చదువుకునే పిల్లలు ఇటువంటి సంఘటనలకు పాల్పడటం సరైంది కాదని,పాఠశాల నిర్వహణ తీరులో మార్పులు రావాలని, విద్యా ప్రగతి దేయంగా ప్రతి ఒక్కరు కష్టంచి పని చేయాలని, ఈ క్రమంలో విద్యార్థినిల యొక్క సమస్యలను కూడా అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. కార్యక్రమంలో అన్ని శాఖల మండల అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## న్యాయం వైపు జిల్లా యంత్రాంగం ఉంటుంది

- జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

**మహబూబాద్, విశాలభారతి:**

జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జిల్లాస్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం ఎస్సీ కార్పొరేషన్ ఈడీ నర్మదా అధ్యక్షతన జరిగింది, ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ రామనాథ్ కేకన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ ,ఎస్టీ సంక్షేమం కోసం ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం ముందుంటుందని, వారి సంక్షేమం కోసం అన్ని విభాగాలు పనిచేస్తాయని అన్నారు, మహబూబాబాద్, తొర్రూరు డివిజన్లో మొత్తం (46)ఎస్సీ ఎస్టీ కేసులకు ప్రభుత్వం తరపున వారికి 11 లక్షల 75 వేల రూపాయల నష్టపరిహారం పంపిణీ చేయడం జరిగిందని అన్నారు, కమిటీ సభ్యుల కోరిక మేరకు ప్రతినెల డివిజన్ కేంద్రాలలో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేస్తామని, సివిల్ రైట్స్ డే నిర్వహిస్తామని, ప్రారంభోత్సవాలకు సిద్ధంగా ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలను ఆవిష్కరించడానికి చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో అడిషనల్ ఎస్పీ చెన్నయ్య, తొర్రూరు, మహబూబాబాద్ ఆర్డీవోలు గణేష్ , కృష్ణవేణి,సైదా నాయక్ డిడి ట్రైబల్ వెల్ఫేర్, డిసిఒ వెంకటేశ్వర్లు, డిహెచ్ఓ మరియన్న, సభ్యులు నరసయ్య, సంజీవరావు, కిషన్ నాయక్, అశోక్ కుమార్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



## పేరూరు గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించండి

**వాజేడు, విశాలభారతి:**

ఐటీడీఏ ఎటునాగారం పరిధిలోని వివిధ మండలాల గిరిజన సంఘాలతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో వాజేడు మండల ఏఎస్పి అధ్యక్షుడు టింగా బుచ్చయ్య పేరూరు గ్రామానికి సంబంధించిన పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఐటీడీఏ పిఓ ఏటూర్ నాగారంకు అందజేశారు. వాజేడు మండల కేంద్రం నుండి పేరూరు గ్రామానికి బస్సు సౌకర్యం లేక విద్యార్థులు, ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని గతంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు వాజేడు మండలాన్ని పర్యటించిన సందర్భంలో మంత్రి దృష్టికి సమస్యను తీసుకెళ్లగా, ఏటూరు నాగారం డిపో నుండి వాజేడు మీదుగా పేరూరు గ్రామానికి బస్సు సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. కానీ ఇప్పటివరకు ఎటువంటి బస్ సౌకర్యం కల్పించలేకపోయారు. అని ఐటీడీఏ పిఓ ముందు తెలియజేశారు. గిరిజన సంఘ నాయకులు బుచ్చయ్య కోరగా స్పందించిన ఐటీడీఏ పీవో పేరూరు గ్రామ ప్రజల సమస్యలు త్వరలో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.



## గాంధీ సేన జిల్లా అధ్యక్షురాలిగా యరుకల విజయలక్ష్మి సంతోష్ గౌడ్

**చౌటుప్పల్, విశాలభారతి:**

మండలంలోని చిన్న కొండూరు గ్రామానికి చెందిన యరుకల విజయలక్ష్మి సంతోష్ గౌడ్ ని రాహుల్ ప్రియాంక గాంధీ సేన ఉమ్మడి నల్గొండ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా పండిట్ జగదీశ్ శర్మ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. విజయలక్ష్మి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నేను కృషి చేస్తానని ఆమె తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు హామీని నెరవేర్చింది అని ఆమె తెలిపారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారం లోకి రాగానే మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు ఒక్కొక్కటి నెరవేరుతున్నాయి అని ఆమె ఒక ప్రకటనలో తెలిపారు.



## కులగణన సర్వే పారదర్శకంగా చేయాలి

- ఎంపీఓ యాకయ్య

**నర్సింహులపేట, విశాలభారతి:**

ప్రభుత్వం చేపట్టిన కులగణనకు సర్వేను ఎన్యుమలేటర్లు నిర్ణీత గడువులోపు పారదర్శకంగా నిర్వహించాలని ఎంపీఓ యాకయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎన్యుమాలేటర్లు సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్థాయిలో వార్డు నుంచి మొదలుకొని కేటాయించిన బ్లాక్ స్థాయి వరకు పూర్తిస్థాయిలో సమాచార సేకరణ,నమోదును అత్యంత జాగ్రత్తగా నిర్వహించాల్సిన అవసరం ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, కారోబార్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## 57వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలను విజయవంతం చేయాలి

■ వంగవీటి రామారావు

సూర్యాపేట, విశాల భారతి

57వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాల్లో భాగంగా ఈ నెల 14 నుంచి 20 వరకు జిల్లా కేంద్ర గ్రంధాలయంలో నిర్వహించే గ్రంధాలయ వారోత్సవాలను విజయవంతం చేయాలని సూర్యాపేట జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు పిలుపునిచ్చారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని గ్రందాలయంలో గ్రంధాలయ వారోత్సవాల ఆహ్వానపత్రికలను ఆవిష్కరించి మాట్లాడారు. గ్రంధాలయాలు విజ్ఞాన బండాగారాలని నాడు జరిగిన గ్రంథాలయోద్యమానికి పునాదులు వేసింది సూర్యాపేట గ్రంధాలయమని గుర్తు చేశారు. నాటి నుంచి నేటి వరకు పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులు పరీక్షల్లో ఉత్తీర్ణులై ఉద్యోగాలు సాధించడానికి గ్రంధాలయాలు ఎంతో ఉపకరిస్తున్నాయన్నారు. సూర్యాపేట గ్రంధాలయంలో పోటీ పరీక్షలకు సిద్ధమైన ఎంతో మంది నేడు ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడ్డారన్నారు. గ్రంధాలయ వారోత్సవాల్లో భాగంగా ఈ నెల 14న జ్యోతి ప్రజ్వలన, 15న పుస్తక ప్రదర్శన, 16న వ్యాసరచన పోటీలు, 17న పాటల పోటీలు, 18న కవి సమ్మేళనం, 19న మహిళా దినోత్సవం, 20న ముగింపు కార్యక్రమాలు నిర్వహిస్తుండగా ప్రారంభ వేడుకలకు జిల్లా మంత్రి ఉత్తమ్ కుమార్రెడ్డితో పాటు శాసనసభ్యులు, ఎంపీలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొంటున్నట్లు తెలిపారు. పాఠకులు, మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని వారోత్సవాలను విజయవంతం చేయాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యదర్శి బి. బాలమ్మ, జిల్లా గ్రంధాలయ అసిస్టెంట్ లైబ్రేరియన్ వి.శ్యాంసుందర్రెడ్డి, ఆయా గ్రంధాలయాల లైబ్రేరియన్లు ఎం.వి.రంగారావు, ఆర్. విజయభాస్కర్, సైదానాయక్, ఎం.వెంకట్ పాల్గొన్నారు.

## శ్రీ శ్యామ్ శానిటేరీ & టైల్స్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి

ఎల్బీనగర్, విశాలభారతి:

హయత్ నగర్ జాతీయ రహదారికి సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ శ్యామ్ శానిటేరీ & టైల్స్ ప్రారంభోత్సవం లో ముఖ్య అతిధులుగా స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో యజమాని పీయూష్ అగర్వాల్ ,బీజేపీ మల్కాజ్గిరి పార్లమెంట్ జాయింట్ కన్వినర్ బండారి భాస్కర్ ,పాండల శ్రీధర్ , గంగాని శ్రీను పాల్గొన్నారు.



# నియోజకవర్గ అభివృద్ధికి నిధులు ఇవ్వండి

■ ఆర్డీవో కార్యాలయం, రిజిస్ట్రేషన్ కార్యాలయం, పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు జీవోలను అమలు పరచండి

■ సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేసిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

పటాన్ చెరు,విశాలభారతి



శరవేగంగా అభివృద్ధి చెందిన పటాన్ చెరు నియోజకవర్గంలో అభివృద్ధి పనుల కోసం నిధులు కేటాయించాలని.. గత ప్రభుత్వ హాయంలో మంజూరైన రెవెన్యూ డివిజన్, పాలిటెక్నిక్ కళాశాల, రిజిస్ట్రేషన్ కార్యాలయాలను ఏర్పాటు చేయడంతో పాటు తగిన సిబ్బందిని కేటాయించాలని కోరుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. మంగళవారం హైదరాబాద్ లోని సీఎం రేవంత్ రెడ్డి నివాసంలో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పటాన్ చెరు నియోజకవర్గం పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనుల వివరాలను వివరించడంతో పాటు చేపట్టబోయే పనుల వివరాలను నివేదిక రూపంలో అందించారు. రాష్ట్ర రాజధానికి కూత వేటు దూరంలో ఉన్న పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలో నూతన కాలనీలు, గేటెడ్ కమ్యూనిటీలు ఏర్పాటవుతుండడంతో ఇందుకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాల రూపకల్పన చేయాల్సి వస్తోందని తెలిపారు. అభివృద్ధి పనులకు అనుగుణంగా నిధులు కేటాయించాలని కోరారు. నియోజకవర్గానికి మంజూరైన రిజిస్ట్రేషన్ కార్యాలయం, ఆర్డీవో కార్యాలయం, పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యాలయాలకు సంబంధించి స్థలాలు సిద్ధంగా ఉన్నాయని ఆయన సీఎం దృష్టికి తీసుకెళ్లారు. రిజిస్ట్రేషన్లు, ఆర్డీఓ కార్యాలయం పనుల కోసం నిత్యం పటాన్ చెరు ప్రజలు జిల్లా కేంద్రమైన సంగారెడ్డికి వెళ్లాల్సి వస్తోందని తెలిపారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి.. అతి త్వరలో సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.



## ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలి

■ రైతులకు 48 గంటల్లో వారి ఖాతాలో జమ

■ జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్

సూర్యాపేట, విశాల భారతి

ధాన్యం సేకరణ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ తెజస్ నంద్ లాల్ పవార్ కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. సూర్యాపేట మండలంలోని పిల్లలమర్రి, బాలెంల, రామన్నగూడెం, పిఎసిఎస్, ఐకెపి నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. రైతులు తరలించిన ధాన్యం నిల్వలను, వాటి నాణ్యతను కలెక్టర్ పరిశీలించారు. మాశ్చరైజ్ మీటర్ ద్వారా ధాన్యం తేమశాతాన్ని కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా రైతులు ధాన్యం తీసుకువచ్చేలా విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. ధాన్యం కోనుగోలు అనంతరం మిల్లులకు రవాణా దిగుమతి వేగంగా జరగాలని టాబ్ ఎంట్రీలు త్వరగా చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. రైతులకు 48 గంటల్లో డబ్బులు వారి ఖాతాలో జమ అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా చూడాలని కలెక్టర్ తెలిపారు .ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్యాంసుందర్ రెడ్డి, పిఎసిఎస్ సీఈవో శ్యాంసుందర్ రెడ్డి, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## కలెక్టర్ పై దాడి సిగ్గుచేటు

■ యాచారం మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు

ఇబ్రహీంపట్నం,విశాలభారతి :



వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ పై దాడి చేయడం సిగ్గుచేటని యాచారం మాజీ ఎంపీపీ మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు విమర్శించారు. మంగళవారం నందివనవర్తి గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లగచర్ల గ్రామంలో పార్మాసిటి ఏర్పాటు విషయంలో శాంతి యుతంగా ప్రజాభిప్రాయ సేకరణ చేయడానికి వెళ్ళిన అధికారులపై బీఆర్ఎస్ పార్టీ నాయకులు గుండాలు ప్రజలను రైతులను ఉసి గొల్పి దాడులకు పాల్పడ్డారని అన్నారు. దాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. గతంలో యాచారం మండల పరిధిలోని మేడిపల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు పోలీసుల నిర్భందంలో ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారనీ గుర్తు చేశారు. అప్పట్లో తాము బీఆర్ఎస్ పార్టీకి సహకరించామని అన్నారు. వికారాబాద్ లో ఎలాంటి నిర్బంధం లేకుండా ప్రజలు, రైతులతో నేరుగా మాట్లాడడానికి వెళ్ళిన కలెక్టర్ అధికారులపై దాడిచేయడం ఎంటని అయన ప్రశ్నించారు. కాంగ్రేస్ పార్టీని బద్లాం చేయాలని చూస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మూదేడ్ల వెంకట్ రెడ్డి, సురేందర్ రెడ్డి, నేర్ర భాష, వరికుప్పల సుధాకర్, నర్రె శ్రీశైలం, పోలమోని రామకృష్ణ యాదవ్ , తదితరులు పాల్గొన్నారు.



## గ్రూప్ 3 పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

■ రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్

■ ఈ నెల 17, 18 న గ్రూప్ 3 పరీక్షలు

ఇబ్రహీంపట్నం,విశాలభారతి:

ఈ నెల 17, 18 తేదీల్లో జరిగే గ్రూప్3 పరీక్షల నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆదిభట్ల మున్సిపాలిటీలోని కొంగరకలాన్ జిల్లా కార్యాలయల సమావేశ మందిరంలో పోలీస్, నోడల్ అధికారులు, శాఖ అధికారులతో గ్రూప్III పరీక్ష నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 17న రెండు పేపర్లు ఉంటాయని, ఉదయం 10 గంటల నుండి 12:30 గంటల వరకు మొదటి పేపర్ ఉంటుందని మధ్యాహ్నం 3.00 గంటల నుండి సాయంత్రం 5:30 గంటల వరకు రెండో పేపర్ నిర్వహించడం జరుగుతుందని 18వ తేదీన ఉదయం III పేపర్ ఉంటుందని తెలిపారు. అభ్యర్థులను పరీక్షకు ఉదయం 8.30 గంటల నుండి 9:30 గంటల వరకు పరీక్ష కేంద్రాల్లో అనుమతిస్తారని, 9.30 గంటల తర్వాత గేట్లు మూసి వేయబడుతాయని, ఆలస్యంగా వస్తే అభ్యర్థులను అనుమతించరని తెలియజేస్తారు. పోలీస్, నోడల్ అధికారులు,చీఫ్ సూపరిండెంట్లు, డిపార్ట్మెంట్ అధికారులు తమ విధులను సక్రమంగా నిర్వహించాలని కోరారు. ఈ గ్రూప్ III పరీక్షకు జిల్లాలో 56,394 మంది అభ్యర్థులు రాస్తున్నారని తెలిపారు. ఫ్లయింగ్ స్క్వాడ్స్, ఐడెంటిఫికేషన్ అధికారులు, శాఖాపరమైన అధికారులు, నోడల్ అధికారులు చేయాల్సిన పనులపై అదనపు కలెక్టర్ వివరించారు. పరీక్ష నిర్వహణలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తగా నిర్వహించాలని, పోలీస్ నోడల్ అధికారి, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ కరుణాకర్ రావు తెలిపారు. ఈ సమావేశంలో నోడల్ అధికారులు రామారావు, జెడ్పీ సీఈఓ కృష్ణారెడ్డి, వైద్య ఆరోగ్యశాఖ అధికారి, ఇతర నోడల్ అధికారులు, డిపార్ట్మెంట్ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## బానోత్ మోహన్ కుటుంబానికి ఆర్థిక సాయం

■ పెద్ది కృష్ణమూర్తి గౌడ్

దేవరుప్పల, విశాల భారతి

దేవరుప్పుల మండలం, నల్లకుంట తండాకు చెందిన కాంగ్రేస్ పార్టీ ఉపాధ్యక్షుడు బానోత్ మోహన్ అనారోగ్యం కారణంగా ఇటీవల మరణించగా దేవరుప్పుల పిఏసిఎస్ డైరెక్టర్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్ మంగళవారం వారి ఇంటికి వెళ్ళి వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందచేసారు. వారివెంట కామారెడ్డి గూడెం మాజీ ఎంపీటీసీ ఎండీ జాకీర్ హుస్సేన్,మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు ఉప్పుల అనిల్ కుమార్, నల్లకుంట తండా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బానోత్ శ్రీను,చిప్పలరాళ్ల బండ తండా అధ్యక్షుడు దారావత్ యాకన్న,పొట్టిగుట్ట తండా అధ్యక్షుడు నునువాత్ నర్సింహా, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాసంపెల్లి మహేందర్,కౌడగాని సోమనర్సయ్య, బానోత్ భాస్కర్, బానోత్ మహేందర్, ఉప్పుల ప్రకాష్,సుడిగాలి నరేష్,కాల్ రామ్, కిషన్, బిచ్యా, మంగ్యా, రమేష్,రాజు,తదితరులున్నారు.



## మృతుని కుటుంబానికి పరామర్శ

■ రూ 10 వేలు ఆర్థిక సాయం అందించిన మాజీ సర్పంచ్ రాజు నాయక్

ఇబ్రహీంపట్నం,విశాలభారతి:

యాచారం మండలంలోని నందివనపర్తి గ్రామానికి చెందిన మూలి రాములు (70) అనారోగ్యంతో సోమవారం తుదిశ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న గ్రామ మాజీ సర్పంచ్ వర్త్యవత్ రాజునాయక్ రాములు కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలిపారు. మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం రూ. 10 వేలు ఆర్థిక సాయం అందించారు. రాములు కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. రాజు నాయక్ తో పాటుగా జంగయ్య , ఆనంద్ తదితరులు ఉన్నారు.



## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

■ 2007 పదో తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ఇబ్రహీంపట్నం,విశాలభారతి:

ఇబ్రహీంపట్నం నియోజకవర్గ పరిధిలోని అబ్దుల్లాపూర్మెట్ మండలం పసుమాముల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2007 పదో తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు ఒకేచోట చేరారు. చాల సంవత్సరాల తర్వాత కలుసుకున్న వారు గత మధురస్మృతులను నెమరువేసుకున్నారు. ఈ సందర్భంగా వారికి విద్యాబుద్ధులు నేర్పిన గురువులను పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. పూర్వ విద్యార్థులు స్వీయ పరిచయం చేసుకున్నారు. పాఠశాలతో తమకున్న అనుబంధాన్ని వారు చదువుకున్న రోజుల్లో తీపి జ్ఞాపకాలని నెమరు వేసుకున్నారు. పాఠశాలలో నాటి అధ్యాపకుల బోధన క్రమశిక్షణతో తమ ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి వివిధ రంగాలలో రాణించడానికి సోపానాలయ్యాయని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల రుణం తీర్చుకోలేమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం

సూర్యాపేట, విశాల భారతి

సూర్యాపేట మున్సిపల్ పరిధిలోని పిల్లలమర్రి ఎరకేశ్వర స్వామి దేవాలయంలో కార్తీకమాసం ఏకాదశిని పురస్కరించుకొని మంగళవారం సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాన్ని నిర్వహించారు. పట్టణ, పరిసర గ్రామ భక్తులు కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా ఎరకేశ్వర, నామేశ్వర స్వామికి రుద్రాభిషేకాలు నిర్వహించి నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమాల్లో తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంట్ల ధర్మార్జున్, దేవాలయ కమిటీ చైర్మన్ కోట్ల సైదులు, కార్యక్రమ సహకార దాత చేపూరి వేణుగోపాలరావు, భక్తులు అబ్బూరి వినోద్, కోట సతీష్, భక్తులు పాల్గొన్నారు.



# 2025న జపాన్‌లో 'కల్కి 2898 AD' రిలీజ్



ప్రభాస్ మ్యాసీవ్ సైన్స్ ఫిక్షన్ బ్లాక్ బస్టర్ 'కల్కి 2898 AD' జనవరి 3, 2025న జపాన్‌లో షోగాట్సు ఫెస్టివల్ కి విడుదల కానుంది. పరిశ్రమ దిగ్గజం కబాటా కైజో ఆధ్వర్యంలో ట్విన్ డిస్ట్రిబ్యూషన్ చేయనున్న 'కల్కి 2898 AD' గ్లోబల్ జర్నీలో మరో అధ్యాయాన్ని నాంది పలుకుతోంది. వైజయంతీ మూవీస్ నిర్మించిన 'కల్కి 2898 AD" ఇప్పటికే స్టార్స్‌లో తన స్థానాన్ని పొందింది, ప్రపంచవ్యాప్తంగా ₹ 1200 కోట్లకు పైగా, హిందీ బాక్సాఫీస్ వద్ద ₹ 300 కోట్లకు పైగా వసూలు చేసి, 2024లో అత్యధిక వసూళ్లు చేసిన భారతీయ చిత్రంగా నిలిచింది. డిస్టోపియన్ యూనివర్స్ నుంచి వారియర్ గా భైరవ( ప్రభాస్ ) భారతీయ ఇతిహాసం 'మహాభారతం' నుండి అమరుడైన అశ్వత్థామగా అమితాబ్ బచ్చన్ పాత్రలో విజువల్ వండర్ రూపొందిన ఈ చిత్రం ప్రేక్షకులని మెస్మరైజ్ చేసింది. పౌరాణిక వైభవాన్ని భవిష్యత్ తో బ్లెండ్ చేసిన కథనంలో సుమతిగా దీపికా పదుకొణె నటించారు. కమల్ హాసన్ సుప్రీమ్ యాస్కిన్‌గా కల్కి తో ఫేస్ అఫ్ కి సిద్ధంగా వున్నారు. ఫ్యూచర్ వార్స్, మరోప్రపంచపు సాంకేతికత, పౌరాణికాల స్ఫూర్తితో 'కల్కి 2898 AD' లార్జర్ దెన్ లైఫ్ మూవీగా ప్రేక్షకులుని అలరించింది. పురాణాలు, ఫ్యూచరిజంకు ఆవాసమైన జపాన్ లో 'కల్కి 2898 AD' సందడి చేయబోటింది. ప్రభాస్ జపనీస్ ప్రేక్షకులలో విశేషమైన ఆదరణ పొందారు, వీరిలో చాలా మంది ఈ చిత్రాన్ని ప్రత్యక్షంగా చూసేందుకు ఇండియాకి వచ్చారు. 'కల్కి 2898 AD' జపాన్‌లో అడుగుపెట్టడానికి సిద్ధమవుతున్నందున, ప్రేక్షకులు నిజంగా "అవుట్ అఫ్ థిస్ వరల్డ్ " ఎక్స్ పీరియన్స్ ని ఆశించవచ్చు, ఇది భారతీయ పురాణాలు, లెగసీ, టైంలెస్ హీరోయిజం ని అందిస్తోంది. నేషనల్ అవార్డ్ విన్నర్ నాగ్ అశ్విన్ దర్శకత్వం వహించారు. వైజయంతీ మూవీస్ నిర్మించిన కల్కి 2898 AD జపాన్‌లో జనవరి 3, 2025న విడుదలవుతోంది. ఈ సినిమాటిక్ మాస్టర్‌పీస్ ఫ్యూచర్ ని పౌరాణికలతో బ్లెండ్ చేస్తూ మహా అద్భుతమైన సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ని అందించబోతోంది.

## నవంబర్ 15న 'కుబేర' ఫస్ట్ గ్లింప్స్

సూపర్ స్టార్ ధనుష్, కింగ్ నాగార్జున, రష్మిక మందన్న, నేషనల్ అవార్డ్-విన్నింగ్ డైరెక్టర్ శేఖర్ కమ్ముల హైలీ యాంటిసిపేటెడ్ పాన్-ఇండియన్ మూవీ 'కుబేర' ఫస్ట్ గ్లింప్స్ ఈ నెల 15న విడుదల కానుంది. తాజాగా విడుదలైన పోస్టర్ నాగార్జునను మెలాంకోలిక్ లైట్‌లో ప్రజెంట్ చేస్తూ, క్యారెక్టర్ ఎమోషనల్ డెప్త్ పై అందరిలో ఆసక్తిని పెంచింది. క్యూరియాసిటీ క్రియేట్ చేసిన పోస్టర్‌లో నాగార్జున ఖరీదైన సోఫాలో కూర్చుని ఆలోచిస్తున్నట్లు కనిపించారు. అతని చుట్టూ సంపద ఉన్నప్పటికీ, అతని కళ్ళలోని ఎమోషన్ ఒక కాంప్లికేట్ లైఫ్ ని చూపిస్తున్నాయి. కుబేర నుంచి ఇప్పటికే విడుదలైన ధనుష్, నాగార్జు, రష్మిక మందన్న క్యారెక్టర్ పోస్టర్స్ స్ట్రాంగ్ బజ్ క్రియేట్ చేశాయి.





## నవంబర్ 15న 'NBK109' టైటిల్ టీజర్

కొన్నేళ్లుగా అపజయమెరుగకుండా వరుస భారీ విజయాలతో దూసుకుపోతున్న గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, తన 109వ చిత్రం 'NBK109' కోసం బ్లాక్ బస్టర్ దర్శకుడు బాబీ కొల్లితో చేతులు కలిపారు. కేవలం ప్రకటనతోనే ఈ సినిమాపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. నందమూరి అభిమానులతో పాటు, తెలుగు సినీ ప్రియులంతా ఎంతగానో ఎదుచూస్తున్న ఈ చిత్ర టైటిల్ టీజర్ కి ముహూర్తం ఖరారైంది. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు విశేషంగా ఆకట్టుకొని, 'NBK109' పై అంచనాలను రెట్టింపు చేశాయి. పోస్టర్లు, రెండు భారీ యాక్షన్ గ్లింప్స్ లు అందరినీ కట్టిపడేశాయి. ముఖ్యంగా బాలకృష్ణను మునుపెన్నడూ చూడని కొత్త అవతారంలో దర్శకుడు బాబీ చూపిస్తున్న తీరుకి అందరూ ఫిదా అయ్యారు. టైటిల్ తో పాటు, ఈ సినిమాకి సంబంధించిన మరిన్ని విషయాలు తెలుసుకోవాలని అభిమానులు, సినీ ప్రియులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే, ఈ కార్తీక పూర్ణిమకి వారి నిరీక్షణకు తెరపడనుంది. తాజాగా టైటిల్ టీజర్ విడుదల తేదీని నిర్మాతలు ప్రకటించారు. కార్తీక పూర్ణిమ శుభ సందర్భంగా, నవంబర్ 15న 'NBK109' టైటిల్ టీజర్‌ను విడుదల చేయనున్నట్లు నిర్మాతలు ప్రకటించారు. ఈ సందర్భంగా విడుదల చేసిన పోస్టర్ ఆకట్టుకుంటోంది. విభిన్న దుస్తులు ధరించి, ప్రత్యేకంగా రూపొందించిన ఆయుధాలను చేతబట్టిన బాలకృష్ణ లుక్ ఎంతో శక్తివంతంగా ఉంది. నెత్తురంటిన గొడ్డలిని పట్టుకొని, పొడవాటి జుట్టు, గుబురు గడ్డంతో బాలకృష్ణ నిల్చొని ఉన్న రూపం మరో స్థాయిలో ఉంది. ఈ ఒక్క పోస్టర్ సినిమాపై అంచనాలను ఎన్నో రెట్లు పెంచేలా ఉంది. ప్రముఖ బాలీవుడ్ నటుడు బాబీ డియోల్ ఈ చిత్రంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. ప్రముఖ ఛాయాగ్రాహకుడు విజయ్ కార్తీక్ కన్నన్ కెమెరా బాధ్యతలు నిర్వహిస్తున్న ఈ చిత్రానికి సంచలన స్వరకర్త ఎస్.థమన్ సంగీతం అందిస్తున్నారు. కళా దర్శకుడిగా అవినాష్ కొల్లా, ఎడిటర్ గా నిరంజన్ దేవరమానే వ్యవహరిస్తున్నారు.

# దిల్ రాజు డ్రీమ్స్' ద్వారా కొత్త టీంతో చిత్రాలను నిర్మిస్తాను : నిర్మాత దిల్ రాజు



కొత్త టాలెంట్‌ను ప్రోత్సహించే క్రమంలో 'దిల్ రాజు డ్రీమ్స్'ను ప్రముఖ నిర్మాత దిల్ రాజు లాంచ్ చేశారు. ఈ మేరకు సోమవారం నాడు దిల్ రాజు టీం లోగోను లాంచ్ చేశారు. త్వరలోనే వెబ్ సైట్‌ను కూడా లాంచ్ చేయబోతోన్నారు. ఈ మేరకు దిల్ రాజు మీడియా ముందుకు వచ్చారు. దిల్ రాజు డ్రీమ్స్ గురించి అనేక విషయాలను పంచుకున్నారు. వాటిలో ముఖ్య విషయాలివే.. కొత్త వాళ్లను, కొత్త కంటెంట్‌ను ఎంకరేజ్ చేసేందుకు ఈ దిల్ రాజు డ్రీమ్స్‌ను ప్రారంభించాను. దర్శక, నిర్మాతలు, హీరో హీరోయిన్లు ఇలా ఎవ్వరైనా సరే ఇంట్రెస్ట్ ఉన్న వాళ్లు, కంటెంట్ ఉన్న వాళ్లు దిల్ రాజు టీంను అప్రోచ్ అవ్వొచ్చు. ఈ మేరకు ఓ వెబ్ సైట్‌ను లాంచ్ చేయబోతోన్నాం. ఆ వెబ్ సైట్ ద్వారా మీ కంటెంట్ మా టీంకు చేరుతుంది. వారంలో ఒక రోజు నేను ఈ టీం తెచ్చిన స్క్రిప్ట్‌లను వింటాను. నా బర్త్ డే సందర్భంగా అయినా లేదా న్యూయర్ సందర్భంగా అయినా ఈ కొత్త వెబ్ సైట్‌ను లాంచ్ చేస్తాం. నాకు సన్నిహితులైన స్టార్ హీరోలను, దర్శకులందరినీ పిలిచి ఆ వెబ్ సైట్‌ను గ్రాండ్‌గా లాంచ్ చేస్తాం. దీనిపై త్వరలోనే అప్డేట్ ఇస్తాం. ఇప్పటికే ఇద్దరు ఎన్నారై నిర్మాతలు దిల్ రాజు డ్రీమ్స్ ద్వారా రెండు ప్రాజెక్టులను చేస్తున్నారు. కొత్త వాళ్లందరికీ ఇదొక ఫ్లాట్ ఫాంగా ఉండాలని అనుకుంటున్నాను. రివ్యూయర్ పాయింట్ ఆఫ్ వ్యూలో కూడా మా స్క్రిప్టులను రివ్యూ చేయొచ్చు. స్క్రిప్ట్ స్థాయిలోనే మీడియా వాళ్ల సహాయం తీసుకోవాలని అనుకుంటున్నాం. సినిమాను ఎలాగూ రివ్యూ చేస్తారు. దాని కంటే ముందు ఇలా స్క్రిప్ట్‌ని కూడా రివ్యూ చేసేందుకు మా టీంలోకి మీడియాని ఆహ్వానిస్తున్నాం. ఇండస్ట్రీలో చాలా చిత్రాలు వస్తున్నట్టుగా, పోయినట్టుగా కూడా ఎవ్వరికీ తెలీదు. నా దగ్గరకు చాలా మంది వచ్చి పోస్టర్‌లు, టీజర్‌లు రిలీజ్ చేయమని అడుగుతారు. అవి చూడగానే నాకు అర్థం అవుతుంది. ఇలాంటి చిత్రాలు ఎందుకు తీస్తారు.. ఎవరు చూస్తారు? అని చెప్పేస్తాను. అక్కడ ఎంత డబ్బు వృథాగా పోతోందో నాకు తెలుస్తుంది. అందుకే ఈ డ్యామేజ్‌ను కంట్రోల్ చేయాలని, సరైన ఫ్లాట్ ఫాం ఉండాలని దిల్ రాజు డ్రీమ్స్‌ను స్థాపించాను.



## విజయ్ దేవరకొండ మ్యూజిక్ ఆల్బమ్ "సాహిబా" ప్రోమో

వరల్డ్ వైడ్ గా ఛాట్ బస్టర్స్ లో నిలిచిన "హీరియే" సాంగ్ తర్వాత టాలెంటెడ్ మ్యూజిక్ కంపోజర్, సింగర్ జస్లీన్ రాయల్ తన కొత్త సాంగ్ "సాహిబా"తో మరోసారి మ్యూజిక్ లవర్స్ ముందుకు రాబోతున్నారు. "హీరియే" పాటలో, స్టార్ హీరో దుల్కర్ సల్మాన్ మెరవగా..ఇప్పుడు "సాహిబా" మ్యూజిక్ ఆల్బమ్ లో సెన్సేషనల్ స్టార్ విజయ్ దేవరకొండ నటించారు. విజయ్ కు జోడీగా రాధిక మదన్ కనిపించనున్నారు. వీరు ఫస్ట్ టైమ్ స్క్రీన్ షేర్ చేసుకుంటున్నారు. "సాహిబా" మ్యూజిక్ ఆల్బమ్ కు సుధాంశు సరియా దర్శకత్వం వహించారు. తన సరికొత్త సంగీత శైలి, భావోద్వేగాలతో "సాహిబా" పాటను శ్రోతల ముందుకు తీసుకురాబోతున్నారు జస్లీన్ రాయల్. ఈ పాట చిరకాలం మ్యూజిక్ లవర్స్ మనసుల్లో నిలిచిపోయేలా రూపొందించారు. ఈ రోజు మేకర్స్ "సాహిబా" ప్రోమోని విడుదల చేశారు. ఈ సాంగ్ ప్రోమోలో విజయ్ దేవరకొండ ఫోటోగ్రాఫర్ గా కనిపించారు. విజయ్, రాధిక మదన్ స్క్రీన్ ప్రెజెన్స్ ఆకట్టుకుంది. "సాహిబా" కంప్లీట్ మ్యూజిక్ వీడియో ఈ నెల 15న విడుదల కానుంది.



## మట్కా' 20 ఏళ్ల తర్వాత కూడా చెప్పుకునేలా ఉంటుంది



: డైరెక్టర్ కరుణ కుమార్

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ మోస్ట్ ఎవైటెడ్ మూవీ 'మట్కా'. కరుణ కుమార్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని వైర ఎంటర్‌టైన్‌మెంట్స్, SRT ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి హై బడ్జెట్ తో నిర్మించారు. మీనాక్షి చౌదరి, నోరా ఫతేహి హీరోయిన్స్ గా నటిస్తున్నారు. ఈ మూవీ టీజర్, ట్రైలర్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేశాయి. స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ జివి ప్రకాష్ కుమార్ కంపోజ్ చేసిన మట్కా ఆల్బమ్ చార్ట్ బస్టర్ హిట్ అయ్యింది. ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్న 'మట్కా' నవంబర్ 14న ప్రేక్షకులు ముందుకు రానుంది. ఈ సందర్భంగా డైరెక్టర్ కరుణ కుమార్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు. -మట్కా కథకి ఆద్యం ఒక ఫ్యామిలీ మ్యారేజ్ ఫంక్షన్ లో పడింది. మా అత్తగారిది వైజాగ్. ఓ మ్యారేజ్ ఫంక్షన్ కి వెళ్ళినప్పుడు ఫ్యామిలీ అంతా కూర్చుని పిచ్చాపాటి మాట్లాడుకుంటున్నాం. మా వైఫ్ తరపున బంధువుల్లో ఒక అతను పంటర్ గా పని చేశాడు. ఏజెంట్స్ లా అన్నమాట. అప్పుడు ఫస్ట్ టైం ఈ మట్కా గేమ్ గురించి విన్నాను. ఆ మాటల సందర్భంలో వైజాగ్ లో నైట్ క్లబ్బులు, క్యాబరీలు ఉండేవని తెలుసుకున్నాను. నేనెప్పుడూ వైజాగ్ వెళ్ళినా జగదాంబతో ఆగిపోయావడిని. వైజాగ్ వన్ టౌన్ గురించి, అక్కడ కల్చర్ తెలుసుకున్నప్పుడు చాలా ఆసక్తికరంగా అనిపించింది. అక్కడి నుంచి అసలు ఈ గేమ్ ఎవరిది అనేది పరిశోధించడం మొదలుపెట్టాను. ఒక కథకుడిగా దీన్ని 'వాడిపోయిన పువ్వులు' పేరుతో ఒక షార్ట్ స్టోరీ గా రాయాలనుకున్నాను. కానీ రాస్తున్నప్పుడు ఇది సినిమా మెటీరియల్ అని అర్థమైంది. అప్పుడు ఒక ట్రీట్మెంట్ వెర్షన్ రాసుకున్నాను. అది ఫస్ట్ డ్రాఫ్ట్. ఈరోజు చూస్తున్నది 12 డ్రాఫ్ట్. మన దగ్గర అద్భుతమైన కథలు, సాహిత్యం వుంది. మనం తీసినన్నీ గొప్ప సినిమాలు ఎవరూ తీయలేదు. 'మాలపిల్ల' అనే సినిమా అందరికంటే ముందు మనం తీశాం. గొప్ప సాహిత్యం, కథలు, కల్చర్ వున్న తెలుగు నేల మనది. తమిళం, మలయాళం కంటే సూపర్ రూటెడ్ కథలు మనదగ్గర వున్నాయి. 'మట్కా' నా స్టయిల్ అఫ్ స్టోరీ టెల్లింగ్ తో ఒక కథని అందరినీ అలరించేలా చెప్పేలానే వుంటుంది. మట్కా పక్కా కమర్షియల్ సినిమా. చాలా స్టయిలీష్ ఫిల్మ్ మేకింగ్ లో చేసిన సినిమా. ఇది ఒక మనిషి లైఫ్ జర్నీ. వాసు బర్మా నుంచి వైజాగ్ కి ఒక శరణార్థిగా వస్తాడు. వైజాగ్ లో ఉన్న పెద్ద పెద్ద పవర్ఫుల్ పర్సన్స్ అంతా బయట నుంచి వచ్చిన వాళ్లే. అప్పటి వైజాగ్ వెనుక ఉన్న క్రైమ్, గ్లామర్, కాస్మోపాలిటన్ కల్చర్ ఇవన్నీ కథలో భాగమే. ఈ సినిమా 79 రోజులు షూటింగ్ చేశాం. ఇప్పటివరకు నేను అన్ని సినిమాల్ని అనుకున్న బడ్జెట్ లోనే పూర్తి చేశాను. ఈ సినిమాను కూడా అనుకున్న బడ్జెట్ లోనే కంప్లీట్ చేశాం.

## ఎల్లో చీర కట్టులో 'మట్కా' బ్యూటీ

ఫెమినా మిస్ ఇండియా గ్రాండ్ ఇంటర్నేషనల్ 2018 కిరీటాన్ని సొంతం చేసుకుని సినిమా ఇండస్ట్రీలో అడుగు పెట్టిన ముద్దుగుమ్మ మీనాక్షి చౌదరి. 2021లో తెలుగు సినిమా 'ఇచ్చట వాహనములు నిలుపరాదు' తో టాలీవుడ్‌కి పరిచయం అయిన ఈ అమ్మడు తక్కువ సమయంలోనే స్టార్ హీరోల సినిమాల్లో హీరోయిన్‌గా నటించే అవకాశాలు దక్కించుకుంది. ఈ ఏడాది ఆరంభంలో మహేష్ బాబు, త్రివిక్రమ్ కాంబో మూవీ 'గుంటూరు కారం' లో నటించి ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆ సినిమాలో సెకండ్ హీరోయిన్‌గా చేసినప్పటికీ మంచి గుర్తింపు దక్కిందని మీనాక్షి చౌదరి ఆనందం వ్యక్తం చేసింది. తాజాగా దుల్కర్ సల్మాన్‌తో కలిసి నటించిన 'లక్కీ భాస్కర్' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన మీనాక్షి చౌదరికి పాన్ ఇండియా స్థాయిలో భారీ విజయం దక్కింది. ఈ అమ్మడు నటించిన మట్కా సినిమా ఈనెల 14న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. మెగా హీరో వరుణ్ తేజ్, కరుణ కుమార్ కాంబోలో రూపొందిన మట్కా సినిమాలో మీనాక్షి చౌదరి లుక్ తో పాటు, పాత్ర చాలా విభిన్నంగా ఉంటుందని, కీలకంగా ఉంటుందని సమాచారం అందుతోంది. లక్కీ భాస్కర్‌తో సక్సెస్ జోరు మీదున్న మీనాక్షికి మట్కా సినిమా సైతం విజయాన్ని తెచ్చి పెట్టే అవకాశాలు ఉన్నాయని ఇండస్ట్రీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. మట్కా సినిమా విడుదల అయిన వెంటనే మీనాక్షి చౌదరి 'మెకానిక్ రాకీ' సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. విశ్వక్ సేన్ హీరోగా నటించిన మెకానిక్ రాకీ సినిమా త్వరలో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఆ సినిమాలో హీరోయిన్‌గా నటించిన మీనాక్షి చౌదరి మరోసారి హిట్ కొట్టే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. మొత్తానికి సినిమాలతో బిజీ బిజీగా ఉన్న మీనాక్షి చౌదరి సోషల్ మీడియాలోనూ మంచి ఫోటోలను షేర్ చేయడం ద్వారా పెద్ద ఎత్తున ఫాలోయింగ్ సొంతం చేసుకుంది. ఇండస్ట్రీకి వచ్చి కొంత కాలమే అయినా అప్పడే రెండు మిలియన్‌ల ఫాలోవర్స్ కి చేరువైంది. ఈ లుక్ చూశారా తాజాగా ఇన్‌స్టాగ్రామ్‌లో ఎల్లో చీర కట్టు ఫోటోలను షేర్ చేయడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షించింది. నడుము అందం చూపిస్తూ చాలా పద్ధతిగా మీనాక్షి చౌదరి కనిపిస్తూ ఉన్నా నెట్టింట వైరల్ అవుతోంది. సోషల్ మీడియాలో ఈ ఫోటోలకు పెద్ద ఎత్తున లైక్స్ మరియు షేర్స్ దక్కుతున్నాయి. షేర్ చేసిన గంట వ్యవధిలోనే లక్షకు పైగా లైక్స్‌ను సొంతం చేసుకున్న ఈ ఫోటోలు కన్నుల విందుగా ఉన్నాయంటూ కామెంట్స్ వస్తున్నాయి. రాబోయే కాలంలో స్టార్ హీరోలకు మీనాక్షి చౌదరి మోస్ట్ వాంటెడ్ హీరోయిన్ గా మారడం ఖాయం అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.